నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | మార్చి 28, 2025 | www.navatelangana.com

సాగర్ సీఐ కు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా సిఐ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనునాయక్ నీ బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాకప్పి, మిఠాయిలు పంచి ,స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జటావత్ లాలు నాయక్ ,మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ హరి నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజు సూరి,తిరుమలగిరి సాగర్ మండల నాయకులు సైదా రావు, చినరామయ్య, శంకర్ నాయక్, యల్లమల నాగరాజు, రాములు నాయక్, కిషన్ నాయక్, సర్దార్ నాయక్, లాలు నాయక్,మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మే నెలలో కల్లేపల్లి బంగారం మైసమ్మ జాతర

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలోని శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి జాతరను మే17 నుండి 19 వరకు మూడు రోజులు నిర్వహించాలని చైర్మన్ డి దస్రు నాయక్ అధ్యక్షతన జరిగిన పూజారులు, వంశస్థులు ,పెద్దల సమావేశంలో నిర్ణయించారని ఆలయ ఈ ఓ జి కొండారెడ్డి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరను ఈసారి మరింత ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రానున్నట్లు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయక్, మాజీ ఎంపీటీసీ నెహ్రూ నాయక్, మాజీ సర్పంచ్ లింగా నాయక్, మాజీ దేవాలయ చైర్మన్ లు పాచ్చు నాయక్, భాషా నాయక్, ఆలయ పూజారులు వెంకటేశ్వర్లు నాయక్, లింగా నాయక్, రామ్మోహన్ నాయక్, మాలు నాయక్, సైదా నాయక్, మాన్యా నాయక్, రామారావు నాయక్ లు పాల్గొన్నారు.

ప్రేమపేరుతో యువతికి గర్భం
నిందితునికి 27ఏండ్లు జైలు

- జిల్లా అదనపు సెషన్ , ఎస్సీ ఎస్టీ కోర్టు మరో సంచలన తీర్పు
- ఎస్పీ శరత్‌చంద్రపవార్

నవతెలంగాణ-నల్లగొండ



దళిత యువతిని పెండ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన నిందితునికి 27ఏండ్లు జైలు శిక్ష విధిస్తూ జిల్లా అదనపు సెషన్, ఎస్సీ,ఎస్టీ కోర్టు తీర్పునిచ్చినట్టు ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కనగల్ మండల పరిధిలోని పర్వతగిరి గ్రామానికి చెందిన నల్లబోతు జగన్ గుర్రంపోడు మండలం శాఖపురం గ్రామానికి చెందిన యువతికి మాయమాటలు చెప్పి పెండ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన తర్వాత మాట మార్చాడు. బాధితురాలు నిందితుడు నల్లబోతు జగన్‌పై గుర్రంపోడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సీఆర్ నెం.84/2019, ఎస్‌సి నెంబర్ 88/2020, యూ/ఎస్ 417, 420, 376(ఎన్) ఐపీసీ అండ్ ఎస్ఈసీ 3(2)(వీ) ఆఫ్ ఎస్సీ,ఎస్టీ (పీఓఏ) యాక్ట్ 1989 కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహించి సరైన ఆధారాలు సేకరించి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. నిందితునికి గురువారం జిల్లా అదనపు సెషన్ అండ్ ఎస్సీ, ఎస్టీ కోర్టు సెక్షన్ 376(2) (ఎన్) ఐపీసీ కింద పది ఏండ్లు జైలు, వెయ్యి జరిమానా, ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) చట్టంలోని సెక్షన్ 3(2)(వీ) కింద నేరానికి పదేండ్లు జైలుతోపాటు వెయ్యి జరిమానా , అలాగే ఐపీసీ సెక్షన్ 420 కింద నేరానికి ఏడేండ్లు జైలు, వెయ్యి జరిమానా, కలిపి నిందితునికి మొత్తం 27ఏండ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో సరైన ఆధారాలను సేకరించి కోర్టులోచార్జ్‌షీట్ దాఖలు చేసిన అప్పటి విచారణ అధికారులు ఎస్‌డీపీఓలు ఎస్.మహేశ్వర్, టీ.ఆనంద్, ఏఎస్ఐ ఎండి.ఖలీల్ అహ్మద్, గుర్రంపోడు ప్రస్తు ఏఎస్‌పీ మౌనిక, ఎస్‌హెచ్ఓ పి.మదు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సీడీఓ ఎండి ఇంతియాజ్ హమ్మద్, లైజన్ అధికారులు పి.రేందర్, ఎస్.మల్లికార్జున్‌లను ఎస్పీ అభినందించారు.

వామ్మో..కోతుల బెడద..!

- ఇండ్లల్లో జొరబడి దాడులు
- గాయాలకు గురి చేస్తున్న వైనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మండలంలోని జంకు తండాలో కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి. కోతులు ఇండ్లలో ప్రవేశించి మహిళలు,చిన్నారి పిల్లలపై దాడులు చేసి గాయ పరుస్తున్నాయి. ఇండ్లలో ప్రవేశించి వస్తువులను అపహరించుకుంటున్నాయి. వున్న వస్తువులను దోచుక తింటున్నాయి.కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారు లేరని గ్రామస్తులు వాపోతున్నారు. రెండేండ్ల నుండి కోతుల బెడదతో ప్రజలు అవస్థలు పడుతున్న విషయం తెలిసినప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతులను పట్టుకొని అడవుల్లో వదిలిపెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మైనర్లకు బైకులు ఇస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పిల్లల తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు బైకులను ఇస్తే పిల్లలపై ,తల్లిదండ్రుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని ఎస్సై రామ్మూర్తి హెచ్చరించారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న సమయంలో మైనర్ పిల్లలు డబుల్ రైడింగ్, త్రిబుల్ రైడింగ్ ఎక్కించుకొని బైకులను అతివేగంగా నడుపుతున్నారని అలాంటి వారిని పట్టుకుని స్టేషన్‌కు తరలించి పదిమంది మైనర్ పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మైనర్ పిల్లలు అధికంగా బైకులను నడుపుతున్నారని తల్లిదండ్రులు పిల్లలకు బైకులు ఇవ్వడం వల్ల డ్రైవింగ్ సక్రమంగా రాక అతివేగంగా వెళ్లి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. బడికి వెళ్లే పిల్లలకు బైకులు ఇవ్వడం వలన జల్సాలకు అలవాటు పడి తప్పుదోవ పట్టే ప్రమాదముందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమశిక్షణలో పెట్టి వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పిల్లలకు బైక్లు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పోలీసులు సూచించిన నియమ నిబంధనలు పాటించకుంటే తల్లిదండ్రుల పైన మైనర్లపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పద్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-వేములపల్లి

రోడ్డు ప్రమాదంలో మరణించిన వేములపల్లి మాజీ ఉప సర్పంచ్ అమ్మిరెడ్డి పద్మ మృతదేహాన్ని గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కరరావు సందర్శించి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి చెందిన ఎల్14 చైర్మెన్ అమిరెడ్డి శేఖర్ రెడ్డి సతీమణి అమ్మిరెడ్డి పద్మ(52) కోదాడ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. గురువారం మండల కేంద్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరై పూలమాలతో నివాళులర్పించి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి ,మాజీ వైఎస్ ఎంపిపి పాదూరు గోవర్ధన, చల్లబట్లప్రణీత్ రెడ్డి, చల్లబట్ల చైతన్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విజయసింహారెడ్డి, చిర్రా మల్లయ్య, ఉద్యమునిశ్వర్ ,సుధాకర్ రెడ్డి ,కట్ట మల్లేష్ గౌడ్, తంగేళ్ల సైదిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు జడ రాములు యాదవ్, గడ్డం స్న్యాధర్ స్పృధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాలి కాంతరెడ్డి, పందిరి శ్రీనివాస్, గంజి శ్రీనివాస్, రావు ఎల్లారెడ్డి, పుట్టల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన సన్ షైన్ విద్యార్థులు



నవతెలంగాణ- చండూర్

చండూర్ మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి యునైటెడ్ నల్గొండ డిస్ట్రిక్ట్ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలలో స్థానిక సన్ షైన్ పాఠశాలకు చెందిన విద్యార్థి దాచెపల్లి వెంకట్ సాయి అత్యుత్తమ ప్రదర్శన కనబరచి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకం గెలుపొందాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న వారిని అభినందిస్తూ సన్షైన్ విద్యార్థులు చదువులతో పాటు ఆటలలో కూడా అగ్రస్థానంలో రాణిస్తారు అనడానికి గతంలో జరిగిన తైక్వాండో పోటీలలో మూడు సార్లు బంగారు పథకం రెండు సార్లు కాంస్య పథకం సాధించిన వెంకట్ సాయి పట్టుదలే నిదర్శనమని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కలిగి ఉండడం ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ , ప్రిన్సిపల్ రవికాంత్, ప్రవీణ్, లతీఫ్ పాషా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు , స్థలాలు రేషన్ కార్డులివ్వాలి
- సీపీఐ(ఎం) రాష్ట కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ,ఇండ్ల స్థలాలు కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామంలలో స్థానిక సమస్యలపై గత పది రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా సర్వే సందర్భంగా వచ్చిన సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించడం జరుగుతుందని అన్నారు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మండల కేంద్రానికి లింక్ రోడ్లను ఏర్పాటు చేయాలని. మండలంలోని రోడ్ల వెడల్పు సందర్భంగా ఇల్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారికి ఇల్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మరియు ఉపాధి హామీ పనులలో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ఇవ్వాలని ఉపాధి పనులను 200 రోజులకు పెంచి 600 రూపాయల కూలి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కమిటీ సభ్యులు నన్నూరు వెంకటరమణారెడ్డి మండల కార్యదర్శి మన్నె బిక్షం నాయకులు భీమగాని గణేష్ గండమళ్ళ రాములు చనగోని వెంకన్న అకిటి లింగయ్య పోకల శశిధర్ మాలి భార్గవి శరత్ గండమళ్ళ యాదగిరి సంజీవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మైల సైదులు కోట్ల గోవర్ధన్ రెడ్డి నలపరాజు యాదయ్య యాదగిరిరెడ్డి సింహాద్రి రోట్టెల జానయ్య గంటేకంపు చంద్రకళ ఝాన్సీ విజయలక్ష్మి బ్రహ్మచారి శంకరాచారి శ్రీను శంకర్ మల్లమ్మ జానమ్మ సైదులు అంజమ్మ యాదమ్మ సుజాత పద్మ సరిత అండాలు ప్రియాంక సునిత మంగమ్మ అనుష అరుణ సైదులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి
రైతు సంఘం జిల్లా నాయకులు బండా శ్రీశైలం

మర్రిగూడ : ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలని రైతు సంఘం జిల్లా నాయకులు బండా శ్రీశైలం డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని పలు సమస్యలపై తాసిల్దార్ బక్క శ్రీనివాసులకు వినతి పత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.మండలంలో రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని,రైతు భరోసా నిధుల విడుదలలో కూడా జాప్యం జరుగుతుందని తెలిపారు.భూగర్భ జలాలు అడుగంటడంతో నీటి ఎద్దడి కారణంగా మండలంలోని పలు గ్రామాలలో రైతుల పంట పొలాలు ఎండిపోయాయని ఎండిన పంటలను గుర్తించి ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు మారిన బడుగు బలహీన వర్గాల బతుకు చిత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు కొట్టం యాదయ్య, ఉపనూతల వెంకటయ్య,గిరి వెంకటయ్య, ఏరుకొండ రాఘవేంద్ర,ఉప్పునూతల పురేందర్, చేతివృత్తిదారుల సంఘం



మండల నాయకులు సల్వోజ్ రామలింగా చారి,గిరి వెంకటయ్య,ఆయిల్ కృష్ణయ్య, మలిగిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: ఎండిన వరి పంట పొలాలకు ఎకరానికి రూ.35 వేలు రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించిన రైతులు తాము సాగుచేసిన వరి సాగు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయినారన్నారు. ప్రైవేటు అప్పులు తెచ్చి,సాగుచేసిన పంట పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందు తున్నారని తెలిపారు. .గ్రామాలలో వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులుగ్రామాలను సందర్శించి పంటల వారీగా,



రైతుల వారిగానష్టపరిహారం అంచనా వేసిఎకరానికి వరి పంట పొలాలకు 35 వేల రూపాయలు, మిర్చికి40 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు మిరియాల భరత్ , యాసరాని శ్రీను , వేముల లింగస్వామి , యాట యాదయ్య , పగడాల కాంతయ్య , పి లింగస్వామి , వంటెపాక రమేష్ , తదితరులు పాల్గొన్నారు .

దిండి : ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం)పోరు యాత్ర లో భాగంగా మండలంలోని గ్రామాలలో ఆ పార్టీజిల్లా నాయకులు నల్ల వెంకటయ్య ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. అనంతరం లబ్దిదారులతో కలిసి స్థానిక ఎమ్మార్వో కు



వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన సర్వేలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్, మురికికాలువలు, మరుగుదొడ్లు, సిసి రోడ్ల వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు.పేదలకు ఇళ్ల స్థలాల కోసం ఎన్నికల ముందు ఆర్భాటంగా పట్టాలు పంపిణీ చేసి తర్వాత పూర్తిగా విస్మరించారన్నారు. గత 25 సంవత్సరాలుగా పేదలను సొంత ఇంటి జాగాకు నోచుకోకుండా చేశారని వెంటనే గతంలో పట్టాలు ఇచ్చిన లబ్దిదారులు అందరికి ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు బుషిపాక నిరంజన్, ఎండి షేక్ ఇక్బాల్, వల్లి, ఎత్తేపు బాలయ్య, పురం మహేశ్వరం, గుద్దటి జైపాల్, ఎదురు మల్లయ్య, కామేపల్లి జంగయ్య, ఆలేటి లాలయ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి కస్తూర్బాగాంధీలో సమస్యలు తిష్ట

- విద్యార్థుల ఆరోగ్యాన్ని గాలికొదిలేసిన అధికారులు
- ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవ తెలంగాణ -క్లాక్‌టవర్

నాంపల్లి మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు.స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నాంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు డ్రైనేజ్ లీకై స్కూల్ ఆవరణలోనే బయటకు వచ్చి విపరీతమైన దుర్వాసన వస్తుందన్నారు. విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతూ విద్యనభ్యసిస్తున్నారన్నారు. పాఠశాలలో కొన్ని తరగతి గదుల్లో రూములకు కరెంటు ఎర్త్ వస్తుందన్నారు. విద్యాబోధన సరిగా తరగతలేదని రెగ్యులర్ ఇన్చార్జి ఎస్ఓ ఏమి పట్టించుకోక పోవడంతో విద్యార్థుల గోడు వినే నాధుడు కరువయ్యాడన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జిసిడిఏ మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్ట వ్యవహరిస్తున్నారన్నారు. విద్యార్థుల ప్రాణాలు , చదువులు ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. అధికారులు స్పందించి నాంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన లకు పూనుకుంటామని హెచ్చరించారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

నవతెలంగాణ-మర్రిగూడ



సీఎం సహాయ నిధి పేదలకు వరం అని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంసహాయనిధి చెక్కులు ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన ఏడుదొడ్ల బాల్రెడ్డి కు19 వేలు,తోడేటి యాదయ్య కు 60 వేలు,బట్లపల్లి గ్రామానికి చెందిన సురిగి చంద్రమ్మకు 48 వేలు,కేశగోని నారాయణ కు19 వేల రూపాయల చెక్కులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వాడికి నేనున్నానని ఆదుకునే గొప్ప ప్రజానాయకుడు రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీను యాదవ్,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు,మాజీ ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం మాజీ,వెంకటపేట బాలయ్య,మాజీ సర్పంచులు మాస శేఖర్ పాక నగేష్ యాదవ్,జంగిలి లక్ష్మీ ప్రసన్న రవి,ఐతపాక జంగయ్య,నక్క తిరుపతయ్య మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, రావుల రాములుగౌడ్, మహేష్ గౌడ్, మేతరీ శంకర్, వెంకటేష్ యాదయ్య పాల్గొన్నారు.

ఉగాది వేడుకల కరపత్రం విడుదల

నవ తెలంగాణ- నకిరేకల్

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే శ్రీ విశ్వావసు తెలుగు సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు, వచ్చే నెల 6న జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, తోనుపునూరి రాంబాబు, దాచేపల్లి శ్రీనివాసు, వలిశెట్టి బిక్షం, పోతుల రాములు, దేవరశెట్టి మధుసూదన్, పిల్లలమర్రి సునీత, శ్రీనివాసు, జోర్రిగల శ్రీనివాసు, కోట రామచొక్కం, కందగట్ల రామన్న, బండారు వేణుగోపాల్, బ్రహ్మదేవర వేణు , పూజారి మురళీధర శర్మ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలను ఆపలేవు

- మాజీ సర్పంచ్ బాలకృష్ణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ప్రజా ప్రతినిధులను నార్కట్ పల్లి పోలీసులు ముందస్తుగా . చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ ఎల్లారెడ్డి గూడెం మాజీ సర్పంచ్ శంకర్ ఏనుగుల దొరి మాజీ సర్పంచ్ సతీష్ సహా పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపాలని ప్రభుత్వాలు అనుకుంటున్నాయి. కానీ, ఇది ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించిన చర్య. మా పోరాటం ఇంకా తీవ్రతరంగా కొనసాగుతుంది అని స్పష్టం చేశారు. తక్షణమే పెండింగ్లో ఉన్న బిల్లును ప్రభుత్వం విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు.



నేడు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను తక్షణమే అమలు చేసి, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని నేడు కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు కోరారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదలందరికి ఆదుకుంటామని సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి 15 నెలలు గడిచినా ఇప్పటి వరకు పథకాలు అమలు చేయలేదని దీని వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నామని చెప్పారు. పోరుబాటలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని వాటి పరిష్కారం కోసం ఈ నెల 28న శుక్రవారం నల్గొండ లోని కలెక్టరేట్ ఎదుటధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆస్తి పన్ను చెల్లింపులో మున్సిపాలిటీలకు ప్రభుత్వం 90 శాతం వడ్డీ మాఫీ ప్రకటించిందని నెల చివరికి ఇంకా నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని, ఉగాది, రంజాన్ పండుగలు ఉన్నాయని ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీని కోసం గడువును మరో నెల రోజులపాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. . యువకులు, వృద్ధులు సోషల్ మీడియాలో గేమ్ యాప్ లకు బానిసలు అవుతున్నారని, బెట్టింగ్ గేమ్ యాప్ల ఆడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గేమ్ యాప్ లను నిషేధించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఆయూబ్,నాయకులు లక్ష్మీ నారాయణ,వాడపల్లి రమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

యాదయ్య మృతికి చిరుమర్తి నివాళి

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన గాధగోని పెద్ద యాదయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలనా దినోత్సవం మండల విద్యాధికారి తరి రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. విద్యాశాఖ మంత్రిగా మోక్ష,జిల్లా కలెక్టర్‌గా ఈ భాను శ్రీ, డీఈవోగా ఎండి ఇంతియాజ్,ఎంఈ ఓగా ఎన్ దీపిక,ఎంపీడీవోగా బ్లెస్సింగ్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రభ, ఉపాధ్యాయులు వెంకటరమణ, బ్యులా, చంద్రమౌళి,రాములు, నరేందర్, మహేష్, సబార్డినేట్ శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | మార్చి 28, 2025 | www.navatelangana.com

ఇంటి పన్నులు చెల్లించడం లేదని మున్సిపల్ సిబ్బంది ధర్నా

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఇంటి పన్ను చెల్లించడం లేదని మున్సిపాలిటీలో భానోత్ భీమా ఇంటిముందు గురువారం సాయంత్రం మున్సిపల్ సిబ్బంది ధర్నా చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి మాట్లాడుతూ మూడవ వార్డులో నివసిస్తున్నభానోత్ భీమా 2015-2016 సంవత్సరం నుండి ఇంటి పన్ను చెల్లించకుండా బకాయి పడ్డారని మున్సిపల్ సిబ్బంది ప్రతినిత్యం ఇంటి పన్ను వసూళ్ల కోసం వెళుతుండగా నేడు రేపు అని వాయిదా వేస్తూ చెల్లించడం లేదని, రహదారి సౌకర్యం లేదని, డ్రైనేజీ సౌకర్యం లేదని ఏదో ఒక సాకుతో పన్ను చెల్లించకుండా జాప్యం చేస్తున్నాడని తెలిపారు.ఇటీవలనే ఒత్తిడి చేయగా 3 వేల రూపాయల పన్ను చెల్లించాడని ఇంకా 27,542 రూపాయల ఇంటి పన్ను బకాయి ఉండగా ప్రభుత్వం కల్పిస్తున్న 90 శాతం వడ్డీ రాయితీని ఉపయోగించుకుని చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నప్పటికీ చెల్లించడంలేదన్నారు. దీంతో రెడ్ నోటీస్ జారీ చేసినప్పటికీ నేడు నీటి సరఫరా బందు చేసి, డ్రైనేజీ మూసివేసి సిబ్బందితో ధర్నా చేసినట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాలో మున్సిపల్ మేనేజర్ యాకూబ్అలి, వార్డు అధికారులు, ఆర్.పి లు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలంలోని రాయని గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. హుజూర్నగర్ కు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం-1 స్పెషల్ క్యాంపులో భాగంగా 5వ రోజు విద్యార్థులకు ఫైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆధునిక సమాజంలో సైబర్ నేరాలు గణనీయంగా పెరిగాయని ప్రిన్సిపల్ రామారావు తెలిపారు. దీంతో ఎంతోమంది సైబర్ నేరాల బారిన పడి నష్టపోతున్నారని తెలిపారు. ఇలాంటి విషయాలపై అవగాహన కలిగిన విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు స్నేహితులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తపడే విధంగా చైతన్య పరచాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నాగార్జున, బాలరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే ఎందుకు? పరిష్కారం ఎక్కడ?

- ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్లు
- తొలగించాలని దరఖాస్తు
- ఐదు నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు





నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి నెల మొదటి సోమవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీరింగ్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తారని అధికారులు ప్రకటించారు. వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, సూర్యాపేట పట్టణంలోని పెద్ద మజీద్ వద్ద, భగత్ సింగ్ నగర్లో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించాలని గత నవంబర్లో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఐదు నెలలు గడిచినా ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోలేదు.కాగా ఇటీవలే వారం రోజుల క్రితం భగత్ సింగ్ నగర్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్లో మేక పడి మృతి చెందిన ఘటన ప్రజల్లో ఆందోళన రేకెత్తించింది. చిన్న పిల్లలు ఆ పరిసరాల్లో ఆడుకుంటుండటంతో వారి ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారుల తీరును వారు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రతి నెల మొదటి సోమవారం లో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రీవెన్స్ డే లో వినియోగదారులు తమ సమస్యలను అక్కడ వివరించి, పరిష్కారం పొందవచ్చని చెబుతున్నప్పటికి ప్రస్తుతానికి గ్రీవెన్స్ డేలో ప్రజలు చేసే వినతులు కేవలం ఒక దరఖాస్తు రూపంలోనే మిగిలిపోతున్నాయా అని అధికారుల తీరును చూస్తే అవుననే అనిపిస్తోంది.

సూర్యాపేటలో ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్లు

పట్టణంలోని పెద్ద మజీద్, భగత్ సింగ్ నగర్ ప్రాంతాలతో పలు చోట్ల ఉన్న కొన్ని ట్రాన్స్ఫార్మర్లు ప్రజలకు తీవ్రమైన ప్రమాదంగా మారాయి. వీటి వల్ల పిల్లలకు, వృద్ధులకు ఎప్పుడెప్పుడు ప్రమాదం జరుగుతుందో అనే భయం ప్రజల్లో నెలకొంది. గత ఏడాది నవంబర్లో జరిగిన గ్రీవెన్స్ డేలో స్థానికులు విద్యుత్ అధికారులకు దీని గురించి ఫిర్యాదు చేశారు. ఈ ట్రాన్స్ఫార్మర్లను సురక్షితమైన ప్రాంతాలకు మార్చాలని, లేకపోతే మరిన్ని ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు. కానీ ఐదు నెలలు గడిచినా సమస్య అలాగే కొనసాగుతోంది. ట్రాన్స్ఫార్మర్లో మేక పడి మృతి చెందిన ఘటన చిన్న విషయంగా కనిపించొచ్చు, కానీ ఇది పెద్ద ప్రమాదాలకు నాంది కావచ్చు. అక్కడ చిన్నారులు ఆడుకుంటుంటారు, వృద్ధులు వెళ్లే రహదారని ఒకవేళ అదే ప్రమాదం మనుషులకు జరిగి ఉంటే? అప్పుడేం చేస్తారు? ఎవరు బాధ్యత వహిస్తారని ఆ ప్రాంత వాసులు ప్రశ్నిస్తున్నారు.అదేవిధంగా గ్రంధాలయం సమీపంలోని పెద్ద మజీద్ వెనుక భాగాన ఉన్న ట్రాన్స్ఫార్మర్ మరింత ప్రమాదకరంగా ఉన్నది.దీనికి చుట్టూతా కంచె ఏర్పాటు లేకపోవడంతో పాటు ప్రధాన రహదారి కావడంతో వాహనాల రాకపోకలు సమయంలో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.ఈ ప్రాంత వాసులతో పాటు మజీద్ లో నమాజ్ చదివే వారు ఇక్కడి నుండి ట్రాన్సార్మర్ తొలగించాలని గ్రీవన్స్ డే లో దరఖాస్తు చేశారు. ఐదు నెలలు గడుస్తున్నా నేటికి అధికారులు ఒక్కసారి కూడా మచ్చుకైనా వచ్చి చూడని దుస్థితి నెలకొంది. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కు ప్రత్యామ్నాయంగా మజీద్ సమీపంలో చమన్ వున్నదని అందులోకి మార్చాలని సూచిస్తున్న అధికారులో స్పందన్న కరువైంది.గతంలో అనేకసార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటికీ వారు ఏ చర్యలు తీసుకోలేదు. అధికారులు స్పందించకపోవడం వల్ల ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధానం అంటోంది, కానీ ఇలాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోవడం లేదంటే ప్రజలు ఎవరిని నమ్మాలని పేర్కొంటున్నారు.కాగా, ఈ సమస్యలపై మళ్లీ ఫిర్యాదు చేయాలంటేనే ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదులకే స్పందన రాకపోతే, మళ్లీ ఎందుకు వెళ్లాలని... గ్రీవెన్స్ డే పేరుతో సమస్యలు స్వీకరించడమే గానీ, వాటికి పరిష్కారం చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ప్రమాదానికి బాధ్యులు ఎవరు?

ఒకవేళ రేపు ఏదైనా ప్రమాదం జరిగితే, బాధ్యత ఎవరిది? విద్యుత్ శాఖదా? లేక స్థానిక పాలకులదా? ఒక దరఖాస్తును పరిష్కరించడానికి ఐదు నెలలు సరిపోవా? అసలు, ఇలాంటి ప్రాథమిక భద్రతా సమస్యలు అధికారుల దృష్టికి వెళ్ళడానికి ప్రజలు ఎన్ని కష్టాలు పడాలని... ప్రజలకు అందాల్సిన న్యాయం లభించాలంటే, ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో స్పందించాలి.

తక్షణ చర్యలు అవసరం!

ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించాలని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు. సమస్య పరిష్కారం కోసం జిల్లా విద్యుత్ శాఖ దృష్టి పెట్టాలి. ఒక వేళ ప్రజలు వీటి కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టితే, అప్పుడు స్పందిస్తారా? ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం లాభం లేదని అధికారులు గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వం ప్రజల భద్రత కోసం నడుం బిగిస్తోందని చెబుతూనే, బాధితులు చేసిన విజ్ఞప్తులను తేలికగా తీసుకోవడం అన్యాయమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్లను సురక్షిత ప్రాంతాలకు మార్చేలా చర్యలు తీసుకుంటే గాని ప్రజలు నిశ్చింతగా ఉండలేరని స్పష్టం చేస్తున్నారు.

హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలకు
నిధులవరద పారనుందా!

- 30న సీఎం రేవంత్ రెడ్డి హుజూర్నగర్కు రాక



నవతెలంగాణ-మఠంపల్లి

రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న కృష్ణాప్రాంత నియోజకవర్గమైన హుజూర్నగర్లో ఈనెల 30న ఉగాది రోజున రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించేందుకు రానున్నారు. పౌరసరఫలా శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటారు. హుజూర్నగర్లో తాను, కోదాడలో సతీమణి పద్మావతి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే సీఎం రాకతో ఈ రెండు నియోజకవర్గాలకు నిధుల వరద పారుతుందని సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇప్పటికే మంత్రి ఉత్తమ్ ఏర్పాట్లలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం రెండు నియోజకవర్గాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిలను ఈప్రాంతానికి తీసుకువచ్చి అనేక ఎత్తిపోతల పథకాల మంజూరు, హుజూర్నగర్లో 100 పడకల హాస్పిటల్ శంకుస్థాపన, మేళ్లచెరువులో గూడ్స్ రైలు ప్రారంభం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఉత్తమ్‌ది ముఖ్యమంత్రి స్థాయి అని కాంగ్రెస్ శ్రేణులు ఎప్పుడు అంటుంటాయి. మరి రేవంత్ రెడ్డిని పిలిచి తాను మంత్రిగా ఉన్న శాఖకు సంబంధించిన సన్నబియ్యం పథకం ప్రారంభం చేయటం అనేది చారిత్రాత్మ అంటున్నారు. రెండు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్ని వందల కోట్ల అభివృద్ధి నిధులు అడుగుతారో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హుజూర్నగర్ నియోజకవర్గంలో 14 సిమెంట్ పరిశ్రమలు, ఈ ప్రాంతానికి ఇండస్ట్రియల్ కారిడార్ రాబోతుందని అంటున్నారు. వెరసి ఇక్కడ ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఎంతైనా అవసరం ఉంది. మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, పాలకీడు మండలాల్లో సుమారు 35 ఎకరాలలో పత్తి, మిర్చి పంటలు పండిస్తారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ప్రతిఏటా తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పత్తి, మిర్చి కొనుగోలు కేంద్రాలతో పాటు, శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ డిమాండ్ ఎప్పటినుండో రైతాంగంలో ఉన్నది. ముఖ్యమంత్రి రాకతో ఈసమస్య తీరుతుందని ఆశాభావంతో ఉన్నారు.మట్టపల్లి మహాక్షేత్రాన్ని పర్యట కేంద్రంగా చేయాలని దశాబ్దాల తరబడి అడుగుతున్నారు. తొలుత మట్టపల్లి మహాక్షేత్రంలోనే ముఖ్యమంత్రి సన్న బియ్యం పథకం ప్రారంభిస్తారని అధికారికంగా వెల్లడించారు. పలుకారణాలతో ఆ కార్యక్రమాన్ని హుజూర్ నగర్కు మార్చారు. తెలుగు రాష్ట్రాల్లో యాదగిరిగుట్ట తర్వాత ప్రసిద్ధిగాంచిన, కృష్ణ నదితీరంలో ఎంతో అహల్లాదకరం వాతావరణంలో ఉండే మట్టపల్లి మహాక్షేత్రానికి నిధులు కేటాయించి పర్యాటక హోదా ఇవ్వాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి రాక అభివృద్ధికి బాటగా రెండు నియోజకవర్గాల ప్రజలు భావిస్తున్నారు.

పోలీసుల జులుం దుర్మార్గం



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టును ఖండించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను, రోడ్లను ,350 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి పాలకులు వత్తాసు పలకడం దుర్మార్గమని పేదల ఇళ్ల స్థలాల కోసం పోరాట నిర్వహించిన సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టులు ఖండించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు.గురువారం స్థానిక ఎం.వి.ఎన్ భవన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం భూ కబ్జా కోరని తక్షణమే వారిపై కేసులు నమోదు చేసి పేదల ఇండ్ల స్థలాలు అప్పగించాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల స్థలాలకు చెందిన భూములను ఆక్రమించుకున్న ఫిలిం సిటీ యాజమాన్యాన్ని అరెస్టు చేయకుండా ఇళ్ల స్థలాల హక్కుదారులను అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ,రంగారెడ్డి జిల్లాకు చెందిన సీపీఐ(ఎం) నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రామోజీ ఫిలింసిటీ వద్ద రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కు చెందిన నాగన్పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 700 మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున 2007 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు. కానీ ఆ భూమి మీదకు ప్రజలు వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోకుండా రామోజీ సంస్థ దారిని ఆక్రమించి, చుట్టూ గోడ నిర్మించిందన్నారు.సెక్యూరిటీని పెట్టి అడ్డుకుంటున్నదని స్థలాలలోకి వెళ్ళిన 75 మంది పేదలపై గతంలో అక్రమ కేసులు పెట్టి సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిప్పిందన్నారు.రంగారెడ్డి జిల్లా అధికార యంత్రాంగం భూ కబ్జాదారుడైన రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి అండగా నిలబడుతూ పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో హక్కుదారులైన పేదలు వారికి ప్రభుత్వం ఇచ్చిన స్థలాల వద్దకు తీసుకెళ్లడంతో పోలీసులు నాయకులపై, పేదలపై కర్కశంగా ప్రవర్తించి అరెస్టులు చేసిందన్నారు. మహిళలని చూడకుండా పోలీసులు దౌర్జన్యం చేశారని విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులందరిని తక్షణమే భే షరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాల పట్టాలను పరిశీలించి వెంటనే వారికి ఇళ్లస్థలాలు అప్పగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీజిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, జిల్లా నాయకులు చినపంగి నరసయ్య పాల్గొన్నారు.

రాష్ట్రానికే ఆదర్శం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం

కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడలో మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు, పీఈటీలకు, కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ల ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ కోదాడ పెన్షనర్ల సంఘం అనేక కార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ రెడ్డిని శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్చి నెలలో జరుపుకునే పెన్షనర్ల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య కార్యదర్శి సుబ్బయ్య రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని రంగారావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబు, సోమయ్య, రఘువరప్రసాద్, శోభ, భ్రమరాంబ పాల్గొన్నారు.

హితాన్ని బోధించే పండుగ రంజాన్

- తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి
- ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



నవతెలంగాణ-సూర్యాపేట

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక 36 వార్డులో యువజన కాంగ్రెస్ నాయకులు ఫారుక్ ఆధ్వర్యంలో 120 నిరుపేద కుటుంబాలకు తోఫాను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ యువజన నాయకులు పారుఖ్ తన సొంత నిధులతో 36 వార్డులో ఉన్న పేద ముస్లింలకు తోఫాను అందించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవ కార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్‌ను ఆకాశం నుంచి నేల మీదకు పంపించారని ముస్లింల ఈ నమ్మకమని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న షఫీ ఉల్లా, కాంగ్రెస్ నాయకులు యాట ఉపేందర్, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, అబ్బాస్,మురళి, జావీద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ గోగుల శ్రీను, సమీర్, ఆసిఫ్, రెహమత్, ఖాదర్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మోతే

రేషన్ డీలర్లు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటో తారీకు నుండి సన్న బియ్యం లబ్ధిదారులకు వస్తున్నాయని చెప్పారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడుద్దని సూచించారు అవినీతికి పాల్పడితే చట్టపరంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిటి లావణ్య సీనియర్ అసిస్టెంట్ సుజిత్ డీలర్లు పాల్గొన్నారు.


బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

మన గ్రోమోర్ కేంద్రం ఐసిఐసిఐ బ్యాంకు ఒప్పందంతో ఇచ్చే వ్యక్తిగత బీమా సౌకర్యాన్ని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మన గ్రోమోర్ డిజీవో బొడ్డుపల్లి అంజయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల తో పాటు సామాన్య ప్రజలు 18ఏండ్ల నుండి 65 ఏండ్ల వరకు అర్హులని తెలిపారు. సంవత్సరానికి కేవలం 100 రూపాయలు చెల్లిస్తే రోడ్డు ప్రమాదం, పిడుగుపాటు, పాము కాటు ,విద్యుత్ షాక్ వంటి నాలుగు విధాలుగా ప్రమాదం జరిగి మరణిస్తే రెండు లక్షల రూపాయలు సెంటర్ చెల్లిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-చిలుకూరు



గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పనిచేస్తున్నదని శీతల తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని శీతల దండ గ్రామంలో ఎస్ డి ఎఫ్ 3 లక్షల ఉత్తం పద్మావతి రెడ్డి నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ధీరావతు మంగమ్మ సైదులు తేజ వతు దూదియా కార్యకర్తలు మహేశ్వరి సక్కుబాయి సత్యనారాయణ శ్రీనివాసు ఇస్లావత్ సక్రు ఇస్లావతు రాము తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వం

నవతెలంగాణ-మఠంపల్లి

వెల్ఫేర్ కోర్టు పెండింగ్ క్లైమ్‌లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. గురువారం సంఘం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కార్మిక అడ్డాలలో ప్రభుత్వం షెడ్యూల్ ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని బయోమెట్రిక్ సిస్టం తో పాటు ఐరిస్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం మండల కన్వీనర్ సయ్యద్ రన్మియా, చల్లా జయకృష్ణ,జడ్డు సుజాత, బాలశౌరెడ్డి, అమరారపు వెంకటేశ్వర్లు, నకిరేకంటి అంజయ్య, ధనావత్ నెహ్రూ, ఆంజనేయులు పాల్గొన్నారు.

చిన్నారులకు జయ స్కూల్‌లో మెరుగైన విద్య

- ఘనంగా జయ బ్లాసూమ్స్ కిండర్ గార్టెన్ కన్వకేషన్ సెలబ్రేషన్స్
- అందరిని ఆకట్టుకున్న చిన్నారుల ఆటపాటలు



నవతెలంగాణ-సూర్యాపేట

జయ కిడ్స్ స్కూల్‌లో చిన్నారులకు మన సంస్కృతి సంప్రదాయాలు నేర్పించడం వలన విద్యార్థులు చక్కని సంస్కార వంతులుగా తీర్చిదిద్ద బడుతున్నారని జయ స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం రాత్రి శ్రీరామ్‌నగర్‌లోని జయ బ్లాసూమ్స్ కిండర్ గార్టెన్ కన్వకేషన్‌లో నిర్వహించిన సెలబ్రేషన్స్‌లో ఆయన మాట్లాడారు.జయ స్కూల్ లో విద్యార్థిలోని మేధా శక్తి ని పెంచడానికి వారికి ఆటపాటలతో విద్యను అందిస్తున్నామని డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ లు పేర్కొన్నారు. చిన్నారులకు ఇచ్చే వివిధ ప్రోగ్రామ్ లను తల్లిదండ్రులు కూడ భాగస్వామ్యులైతే చిన్నారులు మరింత తెలివిగా వుంటారని అన్నారు. తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకునే విద్యార్థులు చదువులో ముందంజలో వుంటారని వారు పేర్కొన్నారు. తమ స్కూల్ నందు సెకండ్ క్లాస్ విద్యార్థులకు ఇంగ్లీషు, హిందీ సినిమాలు, ప్రోగ్రామ్‌లు చూపించడం వలన వారు హిందీ, ఇంగ్లీషు లో చక్కగా మాట్లాడుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి తల్లిదండ్రులను మించిన శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. మారుతున్న కాలంతో పాటుగా ఆదునిక సాంకేతికను చిన్నారులకు తమ స్కూల్ నందు అందుబాటులో వుంచామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంటి వద్ద ఆటలు, పాటలతో వారితో గడిపితే పిల్లలు మరింతగా హుషారుగా వుంటారని వారు అన్నారు. కథల పుస్తకాలు, బొమ్మల పుస్తకాలు చదవడం నేర్పించాలని కోరారు. పిల్లలకు సెల్ ఫోన్ లు ఇచ్చి వారి భవిష్యత్తు పాడు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా అన్నెపర్తి జ్ఞానసుందర్



నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తిలో బార్ అసోసియేషన్ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బార్ అసోసియేషన్ ఎన్నికలు నువ్వా నేనా అన్న తీరులో జరిగాయి. బార్ అసోసియేషన్ ఏర్పడిన నాటినుండి నేటి వరకు ఎన్నికలు జరగడం ఇదే ప్రథమం. ఈ క్రమంలో తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అన్నెపర్తి జ్ఞానసుందర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి వంగాల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు.ఉపాధ్యక్షులుగా కారింగుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీగా ఎండి. పర్వీన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా రాజారాం,ఈసీ మెంబర్‌గా బానోతు ప్రతాప్, కోశాధికారిగా బానోతు సతీష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన అన్నెపర్తి జ్ఞానసుందర్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. కోర్టు భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని,న్యాయవాదులకు ఇంటి స్థలాలతో పాటు సబ్ కోర్టు నిర్మాణంకోసం పోరాడతానని, అదేవిధంగా గ్రామాల్లో న్యాయ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ ప్రాంతంలో కోర్టు నిర్మాణం స్థలం కోసం ఎంతో పోరాటం చేశానని, ఆ పోరాటంతో దాదాపు 3 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి కేటాయించడం జరిగిందని,ఆ స్థలంలోనే పక్కా 3ప్రభుత్వ భవన నిర్మాణంతో పాటు కక్షిదారులకు ఎవరికి కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులతో భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రతి ఒక్కరికి డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి అని హెడ్ కానిస్టేబుల్ వెంకయ్య అన్నారు. గురువారం ఎస్.పీ కె నరసింహ ఆదేశాల మేరకు తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలపైన,ఆన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ మేరకు ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు,యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటిపి లాంటివి ఇతరులు చూపించే ఆశలకు ఎవరితో షేర్ చేసుకోవద్దని సూచించారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ బాలుర గురుకుల ప్రిన్సిపాల్ ఉమారెడ్డి, కానిస్టేబుల్ రవికుమార్, రమేష్, సాయి, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య,ఈశ్వర చారి, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

వడ దెబ్బ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని చింతలకుంట తండా గ్రామంలో వడదెబ్బ తీవ్రత పైన ప్రజలకు తగు జాగ్రత్తల పైన సాంస్కృతిక సారధి కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. ఏమి పనులు ఉన్నా ఉదయం 11 గంటల వరకు చూసుకొని సాయంత్రం ఐదు గంటల తర్వాత చూసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధూపటి శ్రీలత, ఈర్ల సైదులు, ఉదయ్. వెన్నెల నాగరాజు, శంకర్, పాక ఉపేందర్, వేణు, మంజుల, సిరిపంగి రాధ, స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డుపైకి పశువులను రానియ్యవద్దు

- ఎస్ఐ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-మునగాల

విజయవాడ-హైదరాబాద్ 65వ జాతీయ రహదారిపైకి రైతులు పశువులను రానియ్యకుండా చూడాలని మునగాల ఎస్ఐ బి. ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో నవతెలంగాణ తో మా ట్లాడారు. వరి పంటలు నూర్పిడి అవుతుండటంతో గేదెలు రోడ్డు మీదకు వచ్చే అవకాశం వుందన్నారు. వేసవి కాలంలో రైతులు పశువులను మేత కోసం వది పెట్ట డం సరైంది కాదన్నారు. అడవిలో మేత మేసే గేదెలను వెంట వుండి జాగ్రత్తగా ఇంటికి తోలుకు పోవాలని సూచించారు. పశువుల వెంట కాపాలా లేక పోతే అవి రోడ్డుకు అడ్డుగా వచ్చి వాహనాలు ప్రమాదాలకు గురైన సందర్భాలు అనేకం వున్నాయని గుర్తుచేశారు. రాత్రి వేళ్ళలో గేదెలు రోడ్డు మీదకు రావటంతో ప్రమాదాలు అధి కం గా జరిగే అవకాశం వుందన్నారు.చీకటి సమయంలో డ్రైవర్లకు గేదెల కనిపించకపోవటం వేగ నియంత్రణ లేక విలువైన పాడి గేదె లు మృతి చెందుతున్నాయని తెలిపారు. అదే సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగి వాహన దారులు కూడా మృతి చెందు తున్నార ని చెప్పారు.ప్రమాదాలకు కారణమయ్యో గేదెలను యజమానులు జాగ్రత్తగా చూసుకోవాలని లేని పక్షంలో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వ్యవసాయ కళాశాల నిర్మాణానికి స్థలపరిశీలన

నవతెలంగాణ-మఠంపల్లి



వ్యవసాయ కళాశాల నిర్మాణం కోసం మండలంలోని రఘు నాథపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో వ్యవసాయ శాఖ అధికారులు గురువారం రెవెన్యూ అధికారుల బృందంతో కలిసి స్థల పరిశీలన చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపాలెం రెవిన్యూ పరిధిలోని 247 సర్వే నంబర్లో సుమారు 80 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్లు గుర్తిం చామన్నారు. ఈ భూమి వ్యవసాయ కళాశాలకు అనుకూల మైనదిగా గుర్తించి సంబంధించిన నివేదికను కలెక్టర్‌కు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, తాహసీల్దార్ మంగరాథోడ్ వ్యవసాయ శాఖ ఏడి రవి నాయక్, ఏవో శ్రీనివాస్, ఆర్.ఐలు గిరి, జానీ, సర్వేయర్ సమీర్ గౌస్ పాల్గొన్నారు.

నరసింహుని హుండీ లెక్కింపు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీ నరసింహుని హుండీలఆదాయం ఆరు లక్షల 34 వేల 495 సమకూరినట్టు అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావ్ చెన్నూరు విజయ్‌కుమార్, కార్యని ర్వహణ అధికారి నవీన్ తెలిపారు. గురువారం 41 రోజులకు సంబ ంధించి, ఆలయంలోని అన్ని హుండీల ద్వారా, అన్నదాన కార్యక్రమం ద్వారా ఈ ఆదాయం సమకూరినట్టు తెలిపారు. ఈ లెక్కింపులో సాయి సేవా సంఘం ఆలయ అర్చకులు ఉన్నారు.

నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం మార్చి 28, 2025 www.navatelangana.com

బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ న్యాయవాద బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గురువారం నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, ప్రధానకార్యదర్శి పడమటి మహిపాల్‌రెడ్డి, కోశాధికారి జెల్ల రమేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం, మహిళా ప్రతినిధి నకిరేకంటి జ్యోతి, కార్యవర్గ సభ్యులు ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా, కిరణ్ ఉన్నారు. నామినేషన్లకు నేడు చివరి తేది. 29న నామినేషన్ల పరిశీలన, మార్చి 1 వరకు ఉపసంహరణకు తుది గడువు, మార్చి 3న ఎన్నికలు, కౌంటింగ్ నిర్వహిస్తున్నట్టు ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, చెన్నూరు రాధాకిషన్‌రావులు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో గురువారం సీసీ రోడ్డు పనులను గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి బిక్షపతి గౌడ్ శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఐదు లక్షలతో రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముడుగుల కుమార్, మాజీ ఉపసర్పంచ్ మొటే రమేష్, రాగీరు బిక్షపతి, పైళ్ల రాజిరెడ్డి, హనుమంత్ రెడ్డి, ఊట్ల రాజయ్య, నాగిళ్ల దశరథ,కొమరాజు గణేష్, మోటే లింగం, యాదగిరి, మహేష్, మోటే కుమార్ పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలోనూ సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి

- సీపీఐ(ఎం) పాదయాత్ర సారథి జలల పెంటయ్య
- పల్లె పల్లె తిరుగుతున్న పాదయాత్ర
- ఈనెల 28న తహసీల్దార్ కార్యాలయం ముట్టడి
- మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల సమగ్రభివృద్ధి-ప్రజాసమస్యల పరిష్కారంకై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ఐదవ రోజుకు చేరుకోగా నీర్నెముల, నిధానపల్లి, తుమ్మలగూడెం, సర్నేనిగూడెం, వెల్లంకి గ్రామాలలో కొనసాగింది. సీపీఐ(ఎం) గ్రామ శాఖల ఆధ్వర్యంలో యాత్రా బృందానికి ఘన స్వాగతం పలికి ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సారథి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలతో పాటు సమస్యలు కూడా స్వాగతం పలుకుతున్నాయన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, పరిపాలన



అస్తవ్యస్తంగా ఉందని విమర్శించారు. నీర్నెంల గ్రామంలో ఊరికి మంచినీటిని అందించే ట్యాంక్ మెట్లు శిదిలామై సంవత్సరం గడుస్తుండగా పైకి ఎక్కరాక అలాగే వదిలేయడంతో కోతులు ఎక్కి నీటిలోనే మాలమూత్రాలు విసర్జిస్తున్నాయని వాటినే ఊరంతా వాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దాంట్లో పడి చనిపోతే ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే ప్రభావం ఉందన్నారు. నిధానపల్లి, తుమ్మలగూడెం గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు కనీసం వంద రూపాయలు కూలీ కూడా పడటంలేదన్నారు. తుమ్మలగూడెం చెర్వు కింద తూములు శిదిలావవస్థకు చేరి ప్రమాదంగా మారాయన్నారు. గ్రామాల లింకు రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో బస్సులు తిరగకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయం ముందు



ధర్నా: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

ప్రజాసమస్యల కోసం సీపీఐ(ఎం) చేసిన పాదయాత్రలో గ్రామాల్లో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రోజున తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలతో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం పిలుపునిచ్చారు. సంబంధిత అధికారుల దృష్టికి సమస్యల్ని తీసుకెళ్లి పరిష్కారం జరిగే విధంగా ధర్నా నిర్వహించడం



జరుగుతుందని, మండల ప్రజలు సమస్యల దరఖాస్తులతో ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, గౌరిగే సోములు, వేముల సైదులు, బోడిగె రజిత, మేడి గణేష్, శానగొండ రామచంద్రం, కొమ్ము అంజమ్మ సమన్వయ కర్తలు వనం ఉపేందర్, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలి, నాగటి ఉపేందర్, ఆవనగంటి నగేష్, నాగటి అంజయ్య, గన్నెబోయిన శ్రీనివాస్, మెట్టు శ్రవణ్, పుట్టల ఉదయ్, ఈర్లపల్లి ముత్యాలు, గంటెపాక శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కార్మికులు అనేక సమస్యలు పడుతున్నారు: పాదయాత్ర బృందం సభ్యులు గౌరిగే సోములు

గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి పెండింగ్ వేతనాలు ఉన్నవి వారితో మల్టీపర్పస్ గా అనేక పనులు చేయించుకుంటున్నారు. ఉద్యోగం పర్మినెంట్ కాలేదు. ప్రత్యేకంగా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కనీస వేతనాన్ని అమలు చేయాలని బృందానికి విన్నవిస్తున్నారు. కార్మిక శాఖ కార్యాలయంలో అనేక క్లైములు పెండింగ్లో ఉన్నవి. వాటిని వెంటనే పరిష్కరించాలి. గ్రామాల్లో అసంఘటిత కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారింది. పాదయాత్రలో కార్మికులు ఇచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ అధికారుల





దృష్టికి తీసుకెళ్తా.

విషతుల్యంగా మూసి నీరు: పాదయాత్ర బృందం సభ్యులు బోయిన ఆనంద్



అత్యంత విష కాలుష్యమైన మూసి నీటితోనే ఈ ప్రాంత రైతులు పంటలు పండిస్తున్నారు. నీ మూలంగా ప్రజారోగ్యం తీవ్రంగా దెబ్బ తినే ప్రమాదం ఉంది. మండలంలో చెరువుల కుంటలు గోదావరి జలాలతో నింపాలని ప్రజలు కోరుతున్నారు. ఆసిఫ్ నగర్ 100 ఏళ్ల క్రితం నిజాం కాలంలో కట్టిన వంతెన తప్ప నూతన నిర్మించిన వంతెనలు లేవు. తూములు వంతెనలు శిథిలావస్థకు చేరి ప్రమాదంగా మారాయి వెంటనే పరిష్కరించాలి.

బోర్డుకి పరిమితమైన క్రీడా ప్రాంగణాలు: శానకొండ రామచంద్రం



గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన క్రీడా ప్రాంగణాలు నిర్మాణస్యంగా కనబడుతున్నాయి. ఉపయోగపడడం లేదు. ప్రభుత్వ నిధులన్నీ దుర్వినియోగం అయ్యాయి. కేవలం బోర్డులకు మాత్రమే పరిమితం అయ్యాయి గుట్టలు, చెట్లల్లో, ఊరి చివారుల్లో క్రీడా ప్రాంగణా నిర్మించడంతో ఉపయోగంలో లేకుండా పోతున్నాయి వాటిని వెంటనే ఉపయోగం లోకి తీసుకురావాలి.

గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది: కొమ్ము అంజమ్మ



గ్రామాల్లో విధి వీధికో బెల్ట్ షాపులతో మద్యం ఏరులై పారుతుంది. దీని మూలంగా అనేక కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి. యువకులు గంజాయి మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి గ్రామాల్లో బెల్ట్ షాపులను, మద్యం దుకాణాలను మూషి వేయించాలి. యువత పెడదారి పట్టకుండా చూడాలి.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం

- గుండ్లగూడెం రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి
- పాదయాత్ర ప్రారంభ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.జహంగీర్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.జహంగీర్ విమర్శించారు. గురువారం యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పటేల్ గూడెం నుండి ఆలేరు తహసీల్దార్ కార్యాలయం వరకు సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో 12కిమీ చేపట్టిన ప్రజా జనచైతన్య పాదయాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ ఆలేరు మండలంలోని గ్రామాల్లో సమస్యలు తిష్టవేశాయన్నారు. గుండ్లగూడెం రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆలేరు నుండి గుండ్లగూడెం, శ్రీనివాస పురం, పటేల్ గూడెం ఇతరగ్రామాలకు వెళ్లడం కోసం ఉన్న రహదారి మొత్తం గుంతల మయంగా మారిందని వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.గుండ్లగూడెం రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ నిర్మాణం చేయాలని , దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించడం కోసం తీసిన కాలువలకు నీరు తీసుకొచ్చి ఇక్కడి రైతాంగానికి సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. నీళ్లు లేక ఎండిపోయిన పంటలకు ఎకరాకూ రూ.30 వేల చొప్పున నష్ట పరిహారమివ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పటేల్ గూడెం , గుండ్ల గూడెం , శ్రీనివాసపురం , శర్బణాపురం ,అనేక గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. రేషన్ కార్డ్స్ లేక , ఇండ్లు , ఇండ్ల స్థలాలు రాక , పింఛన్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర బందానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ నాయకత్వం వహించగా, బృందంలో సూదగాని సత్యరాజయ్య , జూకంటి పౌల్, నల్లమాస తులశయ్య , పిక్క గణేష్ , మిట్ట శంకరయ్య , చౌడబోయిన యాదగిరి ,గ్యార అశోక్ లు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసి శంకర్ ,బొమ్మగంటి లక్ష్మీనారాయణ,గ్యార బాస్కర్ ,చెక్క పరిశరాములు,కొండా సుధాకర్ రెడ్డి ,అందే అంజయ్య, ఉపేంద్ర, పోశమ్మ, పార్వతమ్మ, సోములు, అంజమ్మ, రేణుక, అండాలు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం, పటేల్ గూడెం, గుండ్లగూడెం, శివ లాల్ తండాలలో తాగు సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామాల ప్రజలు పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయాలన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పటేల్ గూడెం, గుండ్ల గూడెం, శ్రీనివాసపురం, శర్బణాపురం,అనేక గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. రేషన్ కార్డ్స్ లేక, ఇండ్లు, ఇండ్ల స్థలాలు రాక, పింఛన్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన



హామీలను చేయాలని డిమాండ్ చేశారు. వారంలోపు నీటి సమస్య పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని మండల కార్యదర్శి దుపాటి వెంకటేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ.ఇక్బాల్ మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. పాదయాత్ర బందానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ నాయకత్వం వహించగా, బందంలో సూదగాని సత్యరాజయ్య , జూకంటి పౌల్, నల్లమాస తులశయ్య , పిక్క గణేష్ , మిట్ట శంకరయ్య , చౌడబోయిన యాదగిరి ,గ్యార అశోక్ లు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసి శంకర్ ,బొమ్మగంటి లక్ష్మీనారాయణ, గ్యార బాస్కర్, చెక్క పరిశరాములు, కొండా సుధాకర్ రెడ్డి, అందే అంజయ్య, ఉపేంద్ర, పోశమ్మ, పార్వతమ్మ, సోములు,అంజమ్మ, రేణుక, అండాలు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధీరావత్ శ్రీనివాస్ నాయక్



నవతెలంగాణ-బొమ్మలరామారం

బీసీ కోటాలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధీరావత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇంతవరకు బీసీ నాయకుడిని మంత్రి పదవి రాలేదన్నారు. ప్రజల కోసం నిత్యం సేవ చేస్తూ ప్రజలతోనే ఉన్న వ్యక్తిగా గుర్తింపు పొందిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.ఆలేరూ అభివృద్ధితో ముందంజలో ఉందన్నారు. మంత్రి పదవి బీసీ నాయకులకు ఇచ్చినట్లయితే కృషి చేశారన్నారు. ఏ ఎమ్మెల్యే అయినా గెలిచిన తర్వాత తాము చేసే సేవా కార్యక్రమాలు తుదూ మంత్రంగా చేస్తున్నారూ.కానీ ఎమ్మెల్యే ఐలయ్య అవేమీ పట్టించుకోకుండా నిత్యం ప్రజలతోనే ఉంటూ వారి సేవా కార్యక్రమాలు చేయడంతో ముందుంటున్నారని అలాంటి వారికి మంత్రి పదవి ఇస్తే ఇంకా ఎన్నో సేవా కార్యక్రమంలో చేస్తారని తెలిపారు.

నేడు సిరిపురానికి కందాల రంగారెడ్డి రాక

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామానికి ఈనెల 28న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల సమగ్ర అభివృద్ధి ప్రజా చైతన్య పాదయాత్ర బృందం రానుండడంతో ఏర్పాటు చేసిన సభలో పాల్గొనడానికి సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కందల రంగారెడ్డి రానున్నారు. అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులు రానున్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆ పార్టీ రామన్నపేట పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, గ్రామశాఖ కార్యదర్శి మల్లారెడ్డి కోరారు.

ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు, బీర్ల ఐలయ్య కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం అన్నారు. మండల కేంద్రంలో గురువారం నవ తెలంగాణతో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో మాట్లాడిన విధంగా ,నియోజకవర్గ అభివృద్ధి గత పాలకుల కారణంగా కొంటుబడిపోయిందని, అన్న అన్ని రంగాలలో వెనుకబాటు గురైందని, ప్రజా సక్షేమం కోసం బీర్లా ఐలయ్య తపన పడుతూ మాట్లాడారన్నారు. ఆలేరు పట్టణంలో వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పలుదాపాలుగా మాట్లాడారని గుర్తు చేశారు. వెనుకబడిపోయిన ఆలేరు నియోజకవర్గం లో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా రానున్న మూడున్నర సంవత్సరాలలో ఎన్నికల హామీల అమలుకు పనిచేస్తాడని తెలియజేశారు. ఆలేర్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటుతోపాటు గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం బీర్ల ఐలయ్య లక్ష్యన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎంఏ మజిద్

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎంఏ మజీద్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక బార్ అసోసియేషన్ హాల్‌లో బార్ అసోసియేషన్ సమావేశంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల చీఫ్ ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది వై కృష్ణారెడ్డి, ఎన్నికల అధికారిగా దంతూరి సత్తయ్య వ్యవహరించారు. ఉపాధ్యక్షులుగా యాదాసు యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి మొగులయ్య, సంయుక్త కార్యదర్శిగా సంగిశెట్టి బాలరాజు, కోశాధికారిగా బి డేవిడ్, క్రీడ సంస్కృతిక కార్యదర్శిగా బి దినేష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా యేల్ల శ్రీశైలం, నోముల స్వామి, కునూరు శ్రీనివాస్, గుంటోజు కనకాచారి ఎన్నికయ్యారు. ఎన్నికల కార్యవర్గ వివరాలను బార్ కౌన్సిలర్ తెలంగాణ కార్యదర్శి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు తెలిపారు.

రాజీవ్ యువవికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



తెలంగాణ యువత కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకు వచ్చిందని, రాజీవ్ యువ వికాసం పథకం కింద జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ , ఈబీసీ, ఈడబ్ల్యుయస్ వర్గాలకు చెందిన యువతకు రూ.50,000ల నుండి రూ.4,00,000 వరకు జిల్లా షెడ్యూల్ కురుముల సేవ సహారా అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. యూనిట్ విలువ రూ.50వేల వరకు రాయితీ 100శాతం ఉంటుందని, యూనిట్ విలువ రూ.50,001 నుండి ఒక లక్ష వరకు రాయితీ 90శాతం బ్యాంకు రుణం 10శాతం ఉంటుందని తెలిపారు. రూ.1,00,001 నుండి రూ.2 లక్షల వరకు రాయితీ 80శాతం, రూ.2,00,001 నుండి రూ.4లక్షల వరకు రాయితీ 70శాతం, చిన్న నీటిపారుదల యూనిట్లకు రాయితీ 100 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000, పట్టణాల్లో రూ.2,00,000లు కుటుంబ వార్షిక ఆదాయం కలిగియుండాలని, దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు వివరాలు నమోదు చేయాలి. రేషన్ కార్డు లేనిచో మీసేవా కేంద్రం ద్వారా జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం కలిగియుండాలని కోరారు. వ్యవసాయేతర పథకాలకు 01 జులై 2024 నాటికి 21సం.ల నుండి 55సం.ల మధ్య వయస్సు కలిగియుండాలని, వ్యవసాయ ఆధారిత పథకాలకు 01జులై 2024 నాటికి 21 సం.ల నుండి 60 సం.ల మధ్య వయస్సు కలిగియుండాలనారు.

ధ్రువీకరణ పత్రాలు వివరాలు..

ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం (తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసి ఉండాలి). శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా ఆధారిత పథకములకు), పట్టాదారు పాస్ పుస్తకం (వ్యవసాయ ఆధారిత పథకములకు), సదరం సర్టిఫికెట్ (దివ్యాంగులకు), పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకురావాలి.

పథకం విధివిధానాలు..

వచ్చే ఐదేళ్ళ వ్యవధిలో కుటుంబములో ఒక్కరికి మాత్రమే స్వయం ఉపాధి పథకం మంజూరు చేస్తారు. స్వయం ఉపాధి పథకం మొదటిసారి వినియోగించుకొను వారికి ప్రాధాన్యము ఇవ్వబడును. మొత్తం యూనిట్లలో 25శాతం మహిళలకు కేటాయిస్తారు. ఇందులో ఒంటరి, వితంతు మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడును. దివ్యాంగులకు 5శాతం కేటాయించబడును. అమరవీరుల కుటుంబాల వారికి మరియు ఇప్పటికే నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును. ఒకే గ్రామంలో ఒకే విధమైన ఉపాధి పథకాన్ని ఇద్దరికీ మంజూరు చేయబడదు. పథకమునకు ఎంపిక గావింపబడిన లబ్ధిదారులకు వారం నుండి 15 రోజుల వరకు శిక్షణ తరగతుల నిర్వహించి, అనంతరం యూనిట్లు మంజూరు గావించి అవసరమైన సహాయం అందించబడును. 5ఏప్రిల్ 2025 లోపు దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తును https://tgobmms.cgg.gov.in ఆన్లైన్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓబి ఎంఎంఎస్‌లో పూర్తి చేసిన దరఖాస్తును అర్జీదారుడు డౌన్లోడ్ చేసుకుని సంబంధిత పత్రాలను జతచేసి ఎంపీడీవో కార్యాలయములో పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కమిషనర్ కార్యాలయములోని ప్రజాపాలన సేవా కేంద్రములలో అందజేయాలని కోరారు.

చేనేత కార్మికుల సమస్యలపై కేంద్ర జౌళి శాఖ మంత్రికి లేఖ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



తెలంగాణ రాష్ట్రంలోని 30,000 వేల చేనేతలలో 15,000 వేల చేనేతలు పోచంపల్లి ఇక్కత్ చీరలను ఉత్పత్తి చేస్తున్నాయని, ప్రత్యక్షంగా పరోక్షంగా 50 వేల కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని, 2000 సంవత్సరం నుంచి ఈ డూప్లికేట్ చీరలు, వస్త్రాల తయారీ మొదలైందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం అయిన కేంద్ర జౌళి శాఖ మంత్రి కి కార్మికుల సమస్యపై లేఖ రాసి మాట్లాడారు. గత పదేళ్ల నుంచి పోచంపల్లి ఇక్కత్ చేనేత మార్కెట్లు ఈ నకిలీ చీరలు వెదజల్లుతున్నాయని అన్నారు. పోచంపల్లి చుట్టుపక్కల 40 గ్రామాల్లో సుమారు 15,000 వేల చేనేత లు రూ.1,000 కోట్లు ఎగుమతులు జరుగుతున్నాయని, ఇక్కత్ చీరల డూప్లికేషన్ వల్ల పోచంపల్లి మార్కెట్ దెబ్బతింటుందని పేర్కొన్నారు. రూ. 10,000 వేల విలువైన పోచంపల్లి చేనేత పట్టు చీరను రూ.600లకు మాత్రమే నకిలీ చేస్తున్నారని, దీంతో పోచంపల్లిలోని నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు తయారు చేసిన డిజైన్లను వారం రోజుల్లోనే మిల్లు యజమానులు కాపీ కొట్టి మార్కెట్లలో డూప్లికేట్ ఇక్కత్ చీరలను ప్రవేశపెడుతున్నారు. 2004 సంవత్సరంలో మేధో సంపత్తి హక్కుల ఐపిఆర్ చట్టం ద్వారా పోచంపల్లి ఇక్కత్ డిజైన్లు, జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రీ-జిఐఆర్ కింద నమోదుకు రక్షణ లేకుండా పోయిందనారు. డీ-స్కిల్లింగ్ జరుగుతుంది. జీవో ఐ భారతదేశం ఒక వైపు నైపుణ్యం కలిగి ఉందని, మరోవైపు నైపుణ్యం లేని పని కోసం నైపుణ్యం కలిగిన చేనేత నేత ఉన్నాడు. పోచంపల్లి ఇక్కత్ చీరల నకిలీలను నిరోధించేందుకు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఈ ఫండ్ ద్వారా వచ్చే వడ్డీతో ఒరిజినల్ పోచంపల్లి చేనేత చీరలను ట్యాగ్ చేయాలని, టీవీ , సోషల్ మీడియా, హోర్డింగ్స్ మొదలైన వాటిలో బ్రాండ్ అంబాసిడర్ ద్వారా ఆ ట్యాగ్ విస్తృతంగా ప్రచారం చేయబడాలని కోరారు. డూప్లికేట్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా చూడాలి అని కేంద్ర మంత్రి ని కోరినట్లు తెలిపారు. స్పందించిన కేంద్ర మంత్రి తక్షణ చర్యల కోసం సంబంధిత శాఖ మంత్రికి పంపినట్లు తెలిపారు.

యాదగిరి గుట్ట డిపో మేనేజర్‌గా మురళీ కృష్ణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్‌గా సిఎచ్ మురళీ కృష్ణ గురువారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వద్ద సేవలందించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆర్టీసీ డిపో కార్మికులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి డిపోకు మంచిపేరు తేవాలని ఆయన కోరారు. నూతన డిపో మేనేజర్ మురళీ కృష్ణకు డిపో సిబ్బంది ముత్యాలు, మనోజ్ కుమార్, శ్రీనివాస్‌లు స్వాగతం పలికారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-మోటకొండూరు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు తెలిపారు. పోరుబాట కార్యక్రమంలో ప్రజా సమస్యలు గుర్తించి ప్రజల నుండి విశేష స్పందన రావడమే కాకుండా పలు సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని ప్రజలు వినతి పత్రాలు సమర్పించినందున వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు నేడు ధర్నా చేపడుతున్నామని పార్టీ కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

అధికారం ఉన్నా లేకపోయినా సమస్యలపై పోరాటాలు



సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

అధికారం ఉన్నా లేకపోయినా కార్మిక కర్షక విద్యార్థి ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పైన అనేక పోరాటాల నిర్వహించినటువంటి చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ అన్నారు. గురువారం, యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు సిపిఐ గ్రామ శాఖ మహాసభ శాఖ కార్యదర్శి కాటం శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. కళ్ళెం కృష్ణ మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో భాగంగా గ్రామ శాఖ మహాసభలు మండల మహాసభలు రాష్ట్ర జాతీయ మహాసభలు జరగబోతున్నటువంటి సందర్భంగా గ్రామశాఖ మహాసభ నిర్వహించుకుంటున్నామని మన పార్టీ స్వతంత్ర ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ప్రజా సమస్యల పైన రాజులేని పోరాటాల నిర్వహిస్తూ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని సంజీవంగా ప్రజల్లో ఉంటున్నటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఇందులో ప్రజలు భాగస్వాములై భారత కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా కాటం శ్రీకాంత్, సహాయ సహాయ కార్యదర్శులుగా రేఖల సాగర్, నమిల సంజీవ తోపాటు 13 మంది సభ్యులను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు సుబ్బూరి నర్సయ్య, రేఖల స్వామి, కాటంశ్రీశైలం, అంజయ్య,కాటం శ్రీకాంత్, నమిల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

తుర్కపల్లి: మండలంలోని గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి తుప్పుడు కనకయ్య మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు తుప్పుడు మల్లయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల కృష్ణయ్య సంగి కిష్టయ్య కూకట్ల మల్లయ్య కుకుట్ల ఐలయ్య శగరాజు మిక్సింగ్ పాల్గొన్నారు.

సమగ్రమైన వేతన ఒప్పందం కోసం కార్మికులు ముందుకు రావాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

సమగ్రమైన వేతన ఒప్పందం కోసం కార్మికులు ముందుకు రావాలి అని టీఆర్ఎస్‌వీ యూనియన్ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం, యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్పోసిస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ గేట్ మీటింగ్, బిఎంఎస్ ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్స్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలెందర్ అధ్యక్షతన నిర్వహించారు. గొంగిడి



మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఎంఎస్ బలపరిచిన టిఆర్ఎస్కెవిని గెలిపించాలని కోరారు. ప్రతి కార్మికునికి 18 వేల వరకు వేతన ఒప్పందం చేస్తామని అన్నారు. స్టాఫ్ కార్మికులకు అదనంగా 600 పెంచుతామన్నారు. అర్హులైన కార్మికులందరికీ ప్రమోషన్ ఇప్పిస్తామని అన్నారు. స్టాఫ్ వర్కర్స్ రిటైర్మెంట్ కు ఒక నెల వేతనాన్ని గిఫ్టుగా ఇస్తామని అన్నారు. చనిపోయిన కార్మికుల అంత్యక్రియల ఖర్చు నిమిత్తము సుమారు 50 వేల వరకు ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు, రాష్ట్ర టిఆర్ఎస్కెవి అధ్యక్షులు రాంబాబు యాదవ్, బి.ఎం.ఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి, టిఆర్ఎస్కెవి ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్స్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, టిఆర్ఎస్కెవి జనరల్ సెక్రెటరీ నరసింహులు, బిఎంఎస్ జనరల్ సెక్రెటరీ నాగేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, ఎల్లగౌడ్, పాపయ్య, శ్రీశైలం, లక్ష్మీ నరసయ్య పాండు, భాస్కర్ పాల్గొన్నారు.

సీఎం రాకతోనైనా...
మంచినీటి సమస్య తీరేనా ?

- హుజూర్‌నగర్ పట్టణవాసులను వేధిస్తున్న మంచినీటి సమస్య
- మట్టపల్లి వద్ద నుండి మంచినీటి సరఫరాతో శాశ్వత పరిష్కారం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

వేసవి ప్రారంభంలోనే హుజూర్నగర్ పట్టణవాసులను మంచినీటి సమస్య వేధిస్తోంది. ఈనెల 30న తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హుజూర్నగర్ వస్తున్నాడు. సీఎం రాకతోనైనా పట్టణవాసులకు మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అన్ని కాలాలలో సంవత్సరం మొత్తం పుష్కలంగా నీరు ఉండే మట్టపల్లి కృష్ణానది వద్ద మంచినీటి స్కీము ఏర్పాటు చేసి ఫిల్టర్ ప్లాంటును ఏర్పాటు చేసి హుజూర్‌నగర్ పట్టణానికి మంచినీటి సరఫరా చేయడమే శాశ్వత పరిష్కారంగా ఉంటుందని అంతేకాకుండా మఠంపల్లి మండలంలో పెదవీడు, మఠంపల్లి, చౌటపల్లి, గ్రామాలలో కూడా మంచినీటి సమస్య తీరుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డితో స్థానిక శాసనసభ్యుడు భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించి హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న మంచినీటి సమస్యకు పరిష్కారం చూపెడతారని ప్రజలు భావిస్తున్నారు. నాటి గ్రామపంచాయతీ నుండి నేడు మున్సిపాలిటీ వరకు మారినా.. పట్టణ ప్రజల మంచినీటి సమస్య తీరకుండగానే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వాలు మున్సిపాలిటీ పాలక వర్గాలు మారుతున్నప్పటికీ పట్టణాన్ని వేధిస్తున్న మంచినీటి సమస్య మాత్రం తీరటం లేదు.


మునిసిపాలిటీ పాలకవర్గాలకు కూడా ఈ మంచినీటి సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్ల పరిష్కారం లభించలేదు. ఏవో చిన్న చిన్న స్కీములు బోర్లు ఏర్పాటు చేసినప్పటికీ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచి నీటిసమస్య కొరత మాత్రం నివారించలేకపోయారు. పట్టణానికి కావలసిన పెద్ద మంచినీటి స్కీమ్ ఉంటేనే తప్ప శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కారం కాదు. పట్టణంలో జనాభా 45 వేలకు పైచిలుకు చేరింది 10761 గృహాలు ఉన్నాయి. 9,977 నల్లా కనెక్షన్లు ఉన్నాయి. 10 మంచినీటి వాటర్ ట్యాంకులు ఉన్నాయి. ఇవి ఏవి పట్టణ ప్రజల మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయలేకపోతున్నాయి. మునిసిపాలిటీ పరిధిలో 28 వార్డులు ఉన్నాయి. నూతనంగా పట్టణం చుట్టూ అనేక కాలనీలు కొత్తగా వెలిసినాయి. పట్టణ జనాభా గృహాల సంఖ్య పెరిగింది. తదనగుణంగా మంచినీటి సరఫరా జరగడం లేదు. పట్టణానికి మిషన్ భగీరథ నీరు 6 నుండి 8 ఎంఎల్‌డి సరఫరా అయితేనే సమస్య కొంతవరకు తీరుతుంది. ప్రస్తుతం 3 ఎంఎల్‌డి నీరు మాత్రమే సరఫరా అవుతుంది. ఇది ఏ మాత్రం సరిపోవటం లేదు. పైగా మిషన్ భగీరథ నీరు ఏమైనా అవాంతరాలు వచ్చి ఆగిపోయినట్లయితే మళ్లీ బేతవోలు చెరువు వద్ద ఏర్పాటుచేసిన చెరువు మురికి నీరే మునిసిపాలిటీ వారు మంచినీటి పంపుల ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్నారు. దీనివల్ల ప్రజలు అనేక రకాలైన జబ్బుల పాలవుతున్నారు. ఈ విషయం పలుమార్లు మున్సిపాలిటీ పాలకవర్గానికి ప్రభుత్వాలకు తెలియజేసినప్పటికీ స్పందన కనపడటం లేదు. ప్రజల జీవనానికి ముఖ్య ఆధారమైన మంచినీరు సరఫరా చేయాలని అధికారులకు తెలియజేసినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదు. వేసవిలో ప్రధానంగా టీచర్స్ కాలనీ, సీతారాం నగర్ ,మగ్దూం నగర్ ఎర్రగట్టు, అనుములగూడెం, అంబేద్కర్ నగర్ తిలక్ నగర్, శ్రీనగర్ కాలనీ, శ్రామిక నగర్, ఎన్ఎస్పీ క్యాంప్, ముదిరాజ్ బజార్, పీర్ల చావడి ,గోవిందపురం, మఠంపల్లి, రోడ్డు తదితర ప్రాంతాలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. వ్యక్తిగతంగా ఇంట్లో బోర్లు వేసుకున్న వారు కొంతమేరకు ఉపశమనం పొందుతుండగా బోర్లు వేసుకోలేని పేదలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలంలో బోర్లలో కూడా నీరు ఉండటం లేదు. ఎడమ కాలువ నీటి సరఫరా ఆపివేయగానే వేసవిలో బోర్లలో నీరు తగ్గి మంచినీటి బోర్లు ఎండిపోతున్నాయి. దీనితో సమస్య తీవ్రమవుతుంది. పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయన మంచినీటి సమస్యను తీర్చాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మైనారిటీ(ముస్లిం, క్రిస్టియన్స్, సిక్కు, బౌద్ధ, జైన్ పార్శి) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాస పథకం ప్రకటించిందనీ జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి జగదీశ్వర్ రెడ్డి గురువారం ఒక పాటలో తెలిపారు. ఈ పథకం క్రింద మైనారిటీస్ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికా సిద్ధం చేసిందని. జిల్లాలోని అర్హత ఆసక్తి కల వారు ఓబిఎంఎంఎస్ ఆన్ లైన్ పోర్టల్ https : // tgobmmsnew.cgg.gov.in ఆన్లైన్ పోర్టల్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

ప్రజా సమస్యలపై ..
సీపీఐ(ఎం) పోరు



- నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా
- ప్రజా సమస్యల ..పరిష్కారమే లక్ష్యం.. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో.. 33 మండలాలలో అరవై బృందాలు 316 మంది సభ్యులు 416 గ్రామాలలోపంట పొలాలు, తాగు సాగు నీరు ఇండ్ల స్థలాలు ఇండ్లు వ్యక్తిగత పెన్షన్లు రేషన్ కార్డులు, విద్యుత్ సమస్యలు, ప్రతి అంశంపై సీపీఐ(ఎం) బృందం గడపగడపకు తిరుగుతూ, 24 వేల445 కుటుంబాలను కలిసి సమస్యల పై సర్వే నిర్వహించారు . ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 33 మండలాల బాధితులతో కలిసి ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరు మహా ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుర్తించిన సమస్యల ప్రస్తావన నవతెలంగాణతో ఇలా...

సాగునీటి సమస్య..

రైతాంగానికి సాగునీరు ప్రధాన సమస్యగా మారింది కెనాల్ ద్వారా నీటిని వదిలిపెడుతున్నారు కానీ డిస్ట్రిబ్యూటర్లు సక్రమంగా లేకపోవడంతో చివరి భూములకు నీరు అందడం లేదు. ఇక్కడ అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది.

మంచినీటి ఎద్దడి..

గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటిని సరఫరా చేసేందుకు మిషన్ భగీరథ పథకాన్ని అమలులోకి తెచ్చినప్పటికీ పైప్లైన్ జామ్ అయిపోయి అన్ని ప్రాంతాలకు నీరందడం లేదు. మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఎక్కడా అమలు జరగడం లేదు . నూతన నీటి బోర్లు వేయడం కానీ అద్దె తీసుకోవడం కానీ చేస్తామని చెప్పారు ఎక్కడ కూడా అమలు జరగలేదు. మంచినీటి ఎండడి తీవ్రంగా ఉందని సీపీఐ(ఎం) చేసిన సర్వేలో బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం.. లేక ఇక్కట్లు

రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం అందిస్తున్నామని చెప్తున్నప్పటికీ చాలా గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సులు గ్రామాలకు వెళ్లడం లేదు. కరోనా విపత్కర. కాలంలో రద్దు చేసిన బస్సులను నేటి వరకు పునరుద్ధరించుకోలేదు. జిల్లావ్యాప్తంగా ఇంకా 100 గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల అవసరాలను జిల్లా ఆర్టీసీ అధికారులకు విన్నవించినప్పటికీ ఎక్కడ స్పందన కనిపించడం లేదు. కేవలం ఆర్టీసీ సేవలు పట్టణానికి మాత్రమే పరిమితమైందని గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆవేదన ఉన్నట్లు తేటతెల్లమైంది.

రోడ్లన్నీ కంకర తేలి అస్తవ్యస్తం....

గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. నిధులు కేటాయించాం.. సీసీ రోడ్లు బీటీ రోడ్లు వేశామని ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మండల కేంద్రాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం లేక రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సీపీఐ(ఎం) సర్వేలో వెల్లడైంది. ప్రజల్లో అసంతృప్తి అసహనం వ్యక్తమవుతుంది.

వ్యక్తిగత సమస్యలు పరిష్కారం అయ్యేది ఎప్పుడు.?

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా వితంతువులకు, వికలాంగులకు ఒంటరి మహిళలకు వృద్ధులకు ఇవ్వాల్సిన పెన్షన్ దరఖాస్తులను మూడు సంవత్సరాలుగా పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ 4000 చేస్తామని ప్రకటించి 15 నెలలు దాటింది. అయినా నేటికీ అమలు కాలేదు. మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు చెల్లిస్తామని ప్రకటించారు నేటికి ఊసే లేదు.

డబుల్ బెడ్ రూమ్ ట్రబుల్ ..

నల్లగొండ జిల్లాలో 30 కేంద్రాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తున్నట్టు ప్రకటించి అక్కడక్కడ కొన్ని పూర్తి చేసి. నేటికీ ఇంకా పిల్లర్ల స్థాయిలోనే వెక్కిరిస్తున్న పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల పాక్షికంగా పూర్తి చేసి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిపోయాయి. కొన్నిచోట్ల నిర్మాణం చేసిన తలుపులు కిటికీలను ఎత్తుకెళ్లిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వీటిపై ఇప్పటికే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పూర్తి చేస్తున్నాం నిధులు కేటాయించాం, సీసీ రోడ్లు వేస్తున్నాం.. కరెంటు సౌకర్యం కల్పిస్తున్నాం అంటూ కాలయాపన చేస్తూ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కాస్త ట్రబుల్ గానే మిగిలిపోయాయి అని సీపీఐ(ఎం సర్వేలో బాధితుల ఆవేదన నెలకొంది.

వరికి మద్దతు ధర ఏది?

రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వమని సన్నబియానికి మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని చెప్పిన ప్రకటనలు బోనస్ బోగట్టుగా మారింది. ఇప్పటికే సీజన్ ప్రారంభమై మిర్యాలగూడ ప్రాంతంలో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో మిల్లర్లకు తక్కువ ధరకే అమ్ముకుంటున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్ర మంత్రి కలెక్టర్ ఒకటి రెండు కేంద్రాలను ప్రారంభించి దాన్యం కొనుగోలు చేస్తున్నామని ప్రకటనలు తప్ప ఎక్కడ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు సీజన్ ప్రారంభమైనప్పటికీ కాగితాల్లో కేంద్రాల సంఖ్యలు చూపిస్తున్నారు తప్ప అమల్లో ఎక్కడ జరగడం లేదని సీపీఐ(ఎం సర్వేలో తేలింది.

పట్టణాలకు ఆత్మీయ భరోసా ఎందుకు వర్తింపజేయరు..

పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం అమలు చేయకపోగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆత్మీయ భరోసా పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు సీపీఐ(ఎం సర్వేలో ప్రశ్నిస్తున్నట్లు వెల్లడైంది. పట్టణ ప్రజలు ఏం పాపం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి దొరకక పట్టణ ప్రాంతాలకు రావడమే పాపమా అని ప్రశ్నిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న భూమి లేని నిరుపేదలకు గుర్తించి ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నదే సిపిఐఎం ప్రధాన డిమాండ్. చాలా గ్రామాల్లో సమస్య నేటికీ ఇబ్బంది పెడుతుంది విద్యుత్తు సమస్యలు నెలకొన్నట్లు సరే బృందానికి ప్రజలు విన్నవించుకున్నారు.

ప్రత్యేక అధికారుల పాలన.. అంత అస్తావ్యస్తం..

క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శి వదులుకొని జిల్లా స్థాయిలో ఉన్న కలెక్టర్ వరకు ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు రోజురోజుకు పెరుగుతూ నిధులు లేక అస్తవ్యస్తంగా మారిందని సర్వేలో వెల్లడైంది. ప్రజల నుంచి పెద్ద ఎత్తున అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో సీపీఐ(ఎంఆధ్వర్యంలో ప్రజా సమస్యల పోరుపై మహా ధర్నాకు దిగినట్లు ఆయన వెల్లడించారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

- పేదల, ప్రభుత్వ భూములను ఆక్రమించిన రామోజీ యాజమాన్యంపై కేసు పెట్టాలి
- పట్టాలు పొందిన పేదలకు స్థలాలను ఇవ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి డిమాండ్



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను, రోడ్లను, 350 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలింసిటీ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలో పాల్గొన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి వెళ్ళిన పేదలను, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో పాటు, జిల్లా నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రామోజీ ఫిలింసిటీ దగ్గర నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 700 మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున 2007 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందని తెలిపారు. కానీ ఆ భూమి మీదకు ప్రజలు వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోకుండా రామోజీ సంస్థ దారిని ఆక్రమించి, చుట్టూ గోడ నిర్మించి సెక్యూరిటీని పెట్టి అడ్డుకుంటున్నదని ఆరోపించారు. ఈ దుశ్చర్యను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే బేషరతుగా విడుదల చేయాలన్నారు. తక్షణమే ప్రభుత్వ భూమిని ఆక్రమించిన రామోజీ సంస్థపై కేసులు నమోదు చేయాలని, పేద ప్రజలకు తమ ఇంటి స్థలాలను అప్పగించి, అక్కడే నివాసం ఉండే విధంగా ఇండ్లు నిర్మించుకోవడానికి నిధులు కేటాయించాలని లేనట్లయితే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లావ్యాపితంగా ఇండ్లు లేని పేదలందరినీ సమీకరించి రామోజీ సంస్థ ఆక్రమించిన 350 ఎకరాల భూమిని కూడా స్వాధీనం చేసుకుని గుడిసెలు వేసే కార్యక్రమానికి పూనుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

బెంగుళూరు బేకరీ షాపులో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులో ఉన్న బెంగుళూరు బేకరీ షాపును మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ తనిఖీలో బేకరీ వారు ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నట్టు తెలిపారు. అదే విధంగా గడువు ముగిసిన బ్రెడ్, ఇతర తినుబండారాలు తయారుచేసిన తేదీ, గడువు ముగిసిన తేదీ తెలిపే లేబుల్స్ లేవని గుర్తించినట్టు తెలిపారు. షాప్‌కు వృత్తి వ్యాపార లైసెన్సు కూడా లేదని తనిఖీలో గుర్తించారు. షాపు యజమానికి ఐదువేల రూపాయల జరిమానా విధించినట్టు అధికారులు తెలిపారు. మున్సిపల్ కేంద్రంలో ఉన్న అన్ని బేకరీ షాపులు, హెూటళ్లు, రెస్టారెంట్లు, తినుబండారాలు తయారుచేసే యజమానులందరూ గడువు ముగిసిన తినుబండారాలు విక్రయించినా, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేకున్నా జరిమానాలు విధిస్తామని కమిషనర్ నర్సింహారెడ్డి హెచ్చరించారు. ఈ తనిఖీలో మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, సానిటరీ ఇన్స్ పెక్టర్ హనుమాన్ ప్రసాద్, రఘుపతి, లింగయ్య వార్డు అధికారులు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోచంపల్లి-భువనగిరి రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి పట్టణం నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి పూర్వపు రోడ్డు అయిన రేవణపల్లి నుండి పెద్దరావులపల్లి వరకు ఏర్పడ్డ రోడ్డు గుంతలను పూడ్చి, డబుల్ రోడ్డుగా వేయాలి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గురువారం సిపిఎం భూధాన్ పోచంపల్లి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రోడ్డును డబల్ రోడ్డుగా మార్చాలని, మండల పట్టణంలో పేరుకపోయినా ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్దరావులపల్లి నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని పెద్దరావులపల్లిలో పాదయాత్రలో ప్రారంభించి, తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రానికి పూర్వపు రోడ్డు అయినా పెద్దరావులపల్లి రోడ్డు డబల్ రోడ్డుగా మారిస్తే జిల్లా కేంద్రానికి అవసరాలరీత్యా వెళ్లేవారికి 8 కిలోమీటర్లు తగ్గుతుందని, టోల్ ప్లాజా సమస్య కూడా తీరుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి మండలం, పట్టణంలో మూసీ నీళ్ల ఆధారంగానే పంటలు పండిస్తున్నామని దీనితో అనేక రకాలైన ఇబ్బందులకు, జబ్బులకు రైతులు, ప్రజలు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రత్యామ్నాయంగా గోదావరి నది జలాలను అందించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా లింక్ రోడ్ల సమస్య, అక్కడక్కడ మూసీ కాలువలపైన బ్రిడ్జిల నిర్మాణం ఇలాంటి సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. మండల పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల హాస్పిటల్ గా మార్చి 24 గంటల వైద్యాన్ని అందించాలని, ఇంకా ఆయా గ్రామాల్లో నిర్మాణంలో లేని అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్యాలయాలను నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలో మండలంలో పూర్తయిన డబల్ బెడ్ రూం ఇండ్లను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. అనంతరం సమస్యలతో కూడిన మెమొరండాన్ని ఇంచార్జ్ తహశీల్దార్ కు ఇచ్చినారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మాజీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, పార్టీ పట్టణ, మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, నెలకంటి జంగయ్య, కల్యారి బిక్షపతి, పత్తి బిక్షపతి, బోయినపల్లి పుష్పలత, బేతి కమలమ్మ, కోట అశోక్, సామ జంగారెడ్డి, నాయకులు కంజర్ల అశోక్, వారాల మల్లారెడ్డి, కోట రమేష్, ముద్దం సత్తయ్య, గుర్రం రామచంద్రారెడ్డి, వీరారెడ్డి, రాజు, అనసూయ, మరి సోమయ్య, భూపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, గూని బిక్షపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మందుల సామేలుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

- తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న



నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ ఉద్యమ నాయకుడు,తుంగతుర్తి శాసనసభ్యులు,మాదిగ జాతి ముద్దుబిడ్డ మందుల సామేలుకు మంత్రి పదవి ఇవ్వాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న కోరారు. గురువారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ సుమారు 33 లక్షల మంది మాదిగలు ఉన్న రాష్ట్రంలో త్వరలో ప్రకటించే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మందుల సామేలు పాత్ర మరువలేనిదని తెలిపారు.తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఒక సంవత్సర కాలంలోనే 1400 కోట్ల రూపాయలతో తుంగతుర్తి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు.వారంలో ఐదు రోజులు నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజల కష్ట నష్టాలను తెలుసుకొని,వాటి పరిష్కారం కోసం మిగతా రెండు రోజులు సీఎంవో కార్యాలయం చుట్టూ తిరిగి నియోజకవర్గానికి కావలసినటువంటి నిధుల కోసం ముఖ్యమంత్రిని, మంత్రివర్గాన్ని కలిసి నిధుల కోసం పాటుపడే వ్యక్తి మందుల సామేలు అన్నారు.ఒక సంవత్సరం కాలంలోనే విద్యార్థులు చదువులో రాణించాలనే ఏకైకలక్ష్యంతో తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు ఏర్పాటు చేయడమే కాకుండా శాశ్వత భవన నిర్మాణానికి కృషి చేస్తున్నారు.గొట్టిపర్తి గ్రామంలో ఉన్నటువంటి కేతిరెడ్డి కాలువను 1500 ఎకరాల భూమికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో 13 కోట్ల రూపాయలు కాల్వ పనులు చేయుటకు మంజూరు చేయించడం జరిగింది,అదేవిధంగా 32 లక్షల రూపాయలతో తిమ్మాపురం నుండి నూతనకల్ వరకు రోడ్డు నిర్మాణం,తుంగతుర్తి లో చూసినట్టయితే వంద పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల 50 సంవత్సరాల కాలం నుండి రోడ్ల విస్తరణ ఎక్కడ కూడా జరగలేదు,తుంగతుర్తి మండల నుండి రావులపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు ప్రస్తుతం వేగవంతంగా జరుగుతున్నాయి,ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనేక పనుల అమలు కోసం కృషి చేస్తున్న వ్యక్తి మందుల సామేలు అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన నీతికి నిజాయితీకి మారుపేరైన మందుల సామేలుకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారని,అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుంగతుర్తి ప్రగతి పథంలో ముందు ఉంటుందన్నారు.

NAME CHENGE

నేను కొత్తపల్లి వినోద్ కుమార్, తండ్రి గోపయ్య, బేతవోలు గ్రామము, చిలుకూరు మండలం, సూర్యాపేట జిల్లా. నా కుమార్తె యొక్క పేరు బర్త్ సర్టిఫికేట్ లో స్వయం తప్పిదం వలన వేద విశ్వక్ అని ముద్రించడమైనది. అట్టి పేరు ను మేము వేదశ్రీ అని సవరించదలచుకున్నాము. ఇట్టి విషయమై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలుపగలరు.

PUBLIC NOTICE

It is informed to the general public that my Client **Smt. Isukapatla Vijayalakshmi** W/o. Isukapatla Suvarna Raju informed that she had misplaced Original Registered Sale Deed **No.4324/2009**, Dt: 17-07-2009 executed by 1)Sri. D. Bhaskar S/o. D.V. Laxmaiah, 2)Sri. Y. Muralidhar S/o. Late S/o. Y.Venkatanarsaiah & others in favour of **Sri. I.Suvarna Raju** S/o. I.V.Naidu registered at SRO, Choutuppal pertaining to the below mentioned Schedule of Property. If anybody found the above Documents same may be intimated / hand over the same to the below mentioned office. My Client further states that she wants to avail loan by mortgaging the schedule mentioned property. If any person has any claim / interest / dispute over the said transaction, the same may be intimated to the undersigned within 7 (seven) days from the date of this publication, failing which, no further claims / objections will be entertained and my client will proceed with the same.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of Open Plot No.**2416**, admg 240.0 Sq.Yds., in Sy.No.**722**, situated at Malkapur Village and Grampanchayat, Choutuppal Mandal, Yadadri Bhuvanagiri District and bounded by: North: Plot No.2417, South: Plot No.2415, East: 33' Wide Road, West: Plot No.2425

Sd/- **P. Santosh Kumar**, Advocate
#1-8-506/2/A/1, Adnan Chambers,
Prakashnagar, Begumpet,
Secunderabad -16. Ph:09440067560

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-IV ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
M.V.O.P.NO.489 OF 2024

BETWEEN:
MARRY PRUDVI TEJA ...PETITIONER
AND
VNR DAIRY PRODUCTS
And others ...RESPONDENTS

To
R-1 VNR DAIRY PRODUCTS,
Rep by Marella Vijaya Narsimha Reddy, H.No.6-98, KLR Avenue, Komarabanda, Kodad, Suryapet-508 206 (Regd.Owner of DCM Van bearing No. TS 29 TB 5913)

NOTICE

The Petitioner herein had filed the above petition for compensation under Section 166 of the M.V.Act, 1989 and Rule 475/1B of A.P.M.V.Rules, 1989 against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above OP and the matter is posted to 04.04.2025 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
G.RATHNAM REDDY,
Advocate,
11-6-227, Pochamma Bagh,
Beside GHMC Office,
Saroornagar,
Ranga Reddy District
Cell No.9912658614

డాక్యుమెంట్ పోయినది

నేను కుక్కల శ్రవణ్ కుమార్, గుండ్రంపల్లి గ్రామం, చిట్యాల మండలం నుండి చౌటుప్పల్ కు RTC బస్సులో వచ్చాను. దిగి చూసుకోగ 8368/2016 నెంబర్ గల డాక్యుమెంట్, కవర్ పోయినది. దొరికినవారు. ఈ నెంబర్ 9010516568 ను సంప్రదించండి.

ప్రకటన

గౌరవ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, నిడమనూరు నందు
I.A. NO. 266 OF 2022
IN
O.S.NO. 141 OF 2022

మధ్యన :
కున్ రెడ్డి రామంజి రెడ్డి తండ్రి రమణా రెడ్డి, వయస్సు 28 సం॥రాలు, వృత్తి: వ్యవసాయము, నివాసము: కొత్తపల్లి గ్రామము, అనుముల మండలం,నల్లగొండ జిల్లా. ప్రస్తుత నివాసము: ఇంటి నెంబర్: 1-75/2, లక్ష్మారెడ్డి కాలనీ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా. ....వాది

మరియు

సోము రమణారెడ్డి తండ్రి చిన రాంరెడ్డి @ రాంరెడ్డి, వయస్సు: 39సం॥రాలు, వృత్తి: వ్యవసాయము & వ్యాపారము, నివాసము: దామరచర్ల గ్రామము & మండలం, నల్లగొండ జిల్లా. ...ప్రతివాది

పై కేసు నందు మీరు ప్రతివాది అయి ఉన్నారు. మీపై వాది పై కోర్టు నందు దావా వేసి ఉన్నారు. ఇట్టి కేసులో ప్రతివాది అయిన మీకు గౌరవ కోర్ట్ వారు ఎన్నిసార్లు సమన్లు పంపినను అట్టి సమన్లు తీసుకొనుటకు తిరస్కరించినందున, గౌరవ కోర్టు వారి ముందు హాజర అగుటకు ఈ పత్రికా ప్రకటన ద్వారా ప్రతివాదిగా ఉన్న మీకు తెలియజేయునది తేది: 15-04-2025 న వాయిదా కలదు. ఇట్టి వాయిదా తేది 15-04-2025 న ఉదయం 10.30 గంటలకు గౌరవ కోర్టు వారి ముందు మీరు స్వయంగా కానీ, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఇట్టి దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉంటే తెలుపుకోగలరు. లేని యెడల పై దావాలో మీ పరోక్ష మందు తీర్మానించబడునని మీకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
గూడూరు శ్రీనివాసరావు, న్యాయవాది
మిర్యాలగూడ -508207
సెల్: 99855 39001

స్థలం: మిర్యాలగూడ,
తేది: 27-03-2025

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది. ఏమనగా ! మా క్లయింటు అయిన M/s స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట బ్రాంచి సూర్యాపేట గారి సూచనల మేరకు ఈ బహిరంగ ప్రకటన ఇవ్వనైనది.

మా క్లయింటు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూర్యాపేట బ్రాంచి గారిని గాంధీనగర్ గ్రామ కాపురస్తులు అయిన వట్టె రేణుక భర్త జానయ్య వయస్సు : 42 సం॥రాలు వృత్తి గృహిణి ఇంటి నెంబరు: 1-68 గాంధీనగర్ గారు రుణము గురించి బ్యాంకు గారిని సంప్రదించిగా ఈ క్రింది షెడ్యూలులోని లింక్ డాక్యుమెంట్లు (దాస్తావేజులు) లేదని అట్టి దస్తావేజులు ది: 08-03-25 రోజున గాంధీ నగర్ నుండి సూర్యాపేటకు బైక్ పై (మోటర్ సైకిల్ పై) తిరిగి వచ్చుచుండగా దారిలో పోయినవి అని అవి ఎంత వెతికినను సదరు దస్తావేజులు దొరకలేదు అని తెల్పినారు.

శ్రీ మతి వట్టె రేణుక గారి లింక్ దస్తావేజులు అయిన 5002/2009 మరియు 4859/2019 శ్రీమతి రేణుక వట్టె గారు ఎటువంటి ప్రభుత్వ రంగా బ్యాంకులో గాని ప్రయివేటు రంగా బ్యాంకులో గాని ఇతర వ్యక్తుల దగ్గర కాని తనఖా పెట్టలేదు మరియు సదరు దస్తావేజు ఆస్తిపై ఏటువంటి సివిల్ కేసులు గాని లేవు అని తెల్పినారు.

కావున ఈ ప్రకటనలో తెల్పిన షెడ్యూలు భూమి దస్తాదేజులపై ఎవ్వరికైనను ఎవైనా క్లయిముగాని ఇతర లావాదేవిలు ఉన్నచో ఈ ప్రకటన వేలువడిన (3) రోజులలో తెలియజేయగలరు. లేని యేడల తదుపరి అభ్యంతరములు తెలిపిన చేల్లనేరవు మరియు రుణము మంజూరు చేయుటకు ముందుకు సాగిపోగలము.

షెడ్యూలు ఆస్తి వివరము: జిల్లా రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరీసడిక్షన్‌లోను, సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి రెవిన్యూ గ్రామ శివారులోని సర్వేనెంబరు. 472 మరియు 472లో మింజుంలే ప్లాటు నెంబరు. 184 గల దాని విస్తీర్ణం 200.00చ. గజములు మరియు ప్లాటు నెంబరు. 185 గల దాని విస్తీర్ణం 200.00చ. గజములు ఈ విధముగా మొత్తం విస్తీర్ణం 400,00 చ.గజములకు సరియగు 334.45 చ.మీటర్లు గల ఖాళీస్థలము ఇంటీరియల్ రెసిడెన్సియల్ ఏరియాలో యుండి ఈ దిగువ హద్దులు కలిగియున్నది.

హద్దులు:
ఉత్తరం : ప్లాటు నెంబరు. 183.
దక్షిణం : ప్లాటు నెంబరు. 186
తూర్పు : ప్లాటు నెంబర్లు. 174 & 175
పడమర : 30 అడుగుల రోడ్డు.

M.Eshwar Kumar
Advocate,
MRO Office Road, Suryapet.
Cell: 9848198660

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శుక్రవారం | మార్చి 28, 2025 | www.navatelangana.com

అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

రంగారెడ్డి జిల్లా నాగస్ పల్లి, పోల్కంపల్లి గ్రామాల పరిధిలోని ప్రభుత్వ భూమిలో పేదల ఇండ్ల స్థలాలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని పేదలకే ఇవ్వాలంటూ పేదల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యలతో పటు కొంతమంది నాయకులు అరెస్టు చేయడం సరికాదని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి విమర్శించారు. గురువారం ఆయన ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2007లో పేదలకు అప్పటి ప్రభుత్వం నాగంపల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన 577మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాలు చొప్పున ఇళ్ల పట్టాలు ఇచ్చిందన్నారు. ఫిలిం సిటీ యజమాని పేదలను ఇళ్లను నిర్మించుకోకుండా ఆక్రమించి చుట్టూ గోడ నిర్మించి 18 ఏళ్ల నుండి పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. బాధితుల పక్షాన నిలబడి పోరాడుతున్న సీపీఐ(ఎం) నాయకులను,కార్యకర్తలను అరెస్టు చేయడం లాటిఛార్జ్ చేయడం హేయమైన చర్యన్నారు.ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ నేడు తాసిల్దార్ కార్యాలయం ముందు జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ప్రకటన ఇచ్చిన వారిలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యురాలు మల్లెపల్లి లలిత, కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల నరసింహ, పిట్ట రాములు, జనిగల నరసింహ, ఐతరాజ గాలయ్య ఉన్నారు.

ఆత్మరక్షణకు, శారీరక దృఢత్వానికి తైక్వాండో దోహదం

నవతెలంగాణ - చండూరు

ఆత్మ రక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 23న చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన యునైటెడ్ నలగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ -2025 పోటీల్లో చండూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థలలోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో రేయాన్, మధుశ్రీ స్వర్ణ పథకాలు, అనన్య శ్రాగ్వి, ఆదిత్య, అరవింద్ లు రజత పతకములను, రేవంత్, ఆయేషా అంజూమ్, యశ్వంత్,వీరజ్ లు కాంస్య పథకాలను సాధించారు. గురువారం గాంధీజీ విద్యాసంస్థల్లో ఆయన మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, తైక్వాండో ట్రైనర్ నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు ముఖ్యమంత్రులు దృష్టి పెట్టినా ..పూర్తికాని ధర్మారెడ్డిపల్లి కాల్వ

- పాతిక సంవత్సరాలు కావస్తున్న పూర్తికాని ధర్మారెడ్డిపల్లి కాలువ
- నిధులు మంజూరు చేసి విడుదల చేయని రాష్ట్ర పాలకులు
- చిన్న నీటి పారుదల కాలువలపై పాలకుల చిన్న చూపు
- కోట్లు ఖర్చు అయినా పూర్తికాని కాలువలు
- ఐదుగురు ముఖ్యమంత్రులు దృష్టిపెట్టినా పూర్తి కాని చిన్ననీటి పారుదల వనరు
- నీళ్లు పారక పోయే.. పరిహారం అందక పాయే
- ఎదురు చూపులతో తండ్రుల వ్యవసాయం కొడుకులకు కొచ్చే



నవతెలంగాణ-రామన్నపేట

2003 సంవత్సరంలో నాకు జన్మనిచ్చింది నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అయితే.. నాకు నడక నేర్పింది నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. చావు బతుకుల మధ్య ఉన్న నాకు ప్రాణం పోకుండా కొన ఊపిరితో ఆపింది మాత్రం గత ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు, వెంటిలేటర్ పై ఉన్న నన్ను బతికించడానికి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శతవిధాల ప్రయత్నిస్తున్నారు. ఇంతకీ నేనెవరో.. నా పేరేంటో చెప్పలేదు కదూ.. మీ అందరికీ పరిచయమున్న నిరంతరం మీ నాలుకపై నానుతున్న మీ కలల ఆశాజ్యోతిని, రాజకీయ నాయకుల ఎన్నికల హామీని నేనేనండి ధర్మారెడ్డిపల్లి కాలువను.

ధర్మా రెడ్డి పల్లి కాలువ పోచంపల్లి మండలంలోని ధర్మారెడ్డి గ్రామం వద్ద మూసీ నదికి ఉన్న కత్వా నుండి ధర్మారెడ్డి పల్లి కాలువను ప్రారంభించారు. అక్కడి నుండి వలిగొండ, రామన్నపేట, చిట్యాల, నార్కట్ పల్లి మండలాల్లోని సుమారు 51 కిలోమీటర్ల దూరం వరకు 41 చెరువులకు సాగునీరు అందించడం ద్వారా 17 వేల ఎకరాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాగునీరు అందించే ఉద్దేశంతో కాల్వ తవ్వకానికి నాటి పాలకులు పూనుకున్నారు. 2003 సంవత్సరంలో ధర్మారెడ్డిపల్లి కాలువ పొడిగింపు పనులకు నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భువనగిరి ఎమ్మెల్యే ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, రామన్నపేట ఎమ్మెల్యే ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి చొరవతో ఒక కోటి నాబార్డ్ నిధులతో సాగుబావి గుడం వద్ద శంకుస్థాపన చేశారు. సాగుబావ గూడెం నుండి మండలంలోని కొమ్మా యిగూడెం గ్రామంలోని చెరువు వరకు తవ్వకం పనులు ప్రారంభించారు. 2005 సంవత్సరంలో కాలువ పొడిగింపు పనులకు నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 3 కోట్ల 20 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో కాలువ ఆధునీకీకరణ పనులకు, రైతులకు భూ నష్టపరిహారం అందించడానికి నిధులు మంజూరు చేసి రామన్నపేట మండల కేంద్రంలో పనులకు శంకుస్థాపన చేశారు. 2010 సంవత్సరంలో నార్కట్ పల్లి మండల కేంద్రంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామం పెద్ద చెరువు నుండి చిట్యాల, నార్కెట్ పల్లి మండలాలకు సాగునీరు అందించడానికి పొడిగింపు పనులకు నాటి నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చొరవతో శంకుస్థాపన చేశారు. 2018లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వెలిమినేడు గ్రామం వద్ద హరితహారం కార్యక్రమంలో భాగంగా పాల్గొని మొక్కలు నాటి ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి, బునాదిగాని కాల్వల ఆధునీకరణ కోసం 350 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పరిపాలన అనుమతులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులతో ఇప్పుడే ఉన్న దానికంటే రెండింతలు వెడల్పు చేయడం, కల్వర్టులు, ఫీడర్ ఛానల్, అండర్, సూపర్ పాసేస్ ల నిర్మాణాలు చేయడంతోపాటు రైతులకు భూ నష్టపరిహారం కూడా అందించాల్సి ఉంది. ధర్మరెడ్డిపల్లి కాలువ సాగుబావి గూడెం నుండి ఏపీ లింగోటం గ్రామం వరకు 70 శాతం కాల్వ పనులు పూర్తయినప్పటికీ అక్కడక్కడ కాల్వ నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. నాటి ప్రభుత్వం కాలువ ఆధునికీకరణ కోసం 65 కోట్లు కేటాయించినప్పటికీ నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. రామన్నపేట, సిరిపురం, వెల్లంకి, గోకారం, చిట్యాల, నార్కట్ పల్లి, వట్టిమర్తి, ఏపీ లింగోటం ప్రాంతాలలో ఇంక పనులు జరగాల్సి ఉంది. ఇప్పటివరకు 31.8 కిలోమీటర్ల దూరం పనులు చేశారు. కాల్వ త్రవ్వకంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం రాకపోగా తండ్రుల కాలంలో కాల్వ తవ్వకం ప్రారంభించగా కొడుకుల కాలం వచ్చినా కాల్వ నిర్మాణ పనులు కొనసాగుతూ..నే ఉంది.

వలిగొండ మండలంలో 10 చెరువులు 3,609 ఆయకట్టు, రామన్నపేట మండలంలో 21 చెరువులు 5459 ఆయకట్టు. రామన్నపేట మండలంలో 21 చెరువులు 5459 ఆయకట్టు. చిట్యాల మండలంలో 7 చెరువులు 6237 ఆయకట్టు. నార్కట్‌పల్లి మండలంలో మూడు చెరువులు 2485 ఆయకట్టు ఉంది.

ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక దృష్టి..

స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ధర్మారెడ్డి పల్లి కాలువను పూర్తి చేయాలన్న సంకల్పంతో పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించడంతో కాల్వ పూర్తిస్థాయి నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రు.125 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వచ్చే వేసవికాలం నాటికి కాల్వ పూర్తవుతుందని ఇటీవల మండలంలో నిర్వహించిన ఒక సభలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.

ఆధునికీకరణ కోసం గత పాలకులు నిధుల కేటాయింపు వివరాలు

కాల్వ ఆధునికీకరణ కోసం 65 కోట్లు కేటాయింపు.. ఖర్చు 14.50 కోట్లు, కాల్వ నిర్మాణం కోసం ఖర్చు చేసినవి 7.50 కోట్లు. భూసేకరణ పరిహారం 7 కోట్లు.

కాల్వ కోసం వామపక్షాల ఆందోళన..

ధర్మారెడ్డిపల్లి కాలువను మండలంలోని సాగు బావి గూడెం గ్రామం నుంచి మండలంలోని కొమ్మాయి గూడెం గ్రామ పెద్ద చెరువు వరకు తొవ్వకం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 2000 నుండి 2003 వరకు అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. 2008 సంవత్సరం అనంతరం ప్రస్తుతం యాదాద్రి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ నకరేకల్ నియోజకవర్గ డివిజన్ కార్యదర్శి గా పనిచేస్తూన్న ఈ సమయంలో కొమ్మాయి గూడెం పెద్ద చెరువు నుంచి ఏపీ లింగోటం వరకు కాలువ పొడిగింపు పనులను నిర్వహించాలని, సంపూర్ణంగా కాలువ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర నిర్వహించి, నల్గొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

నష్టపరిహారం రాలే: రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి



ధర్మరెడ్డిపల్లి కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన 165 మంది రైతులకు 80 ఎకరాల భూమికి నష్టపరిహారం అందాల్సి ఉంది. సిరిపురం, వెలంకి, రామన్నపేట, కొమ్మా యి గూడెం గ్రామాల్లోని కొంత మంది రైతులకు ఈ నష్టపరిహారం అందించాల్సి ఉందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి తెలిపారు. నష్ట పరిహారం రాక సాగునీరు అందక కాలువ పరిధిలోని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతుల సౌకర్యార్థం కాల్వపై డెబ్బై కల్వట్లు వరకు నిర్మించాల్సి ఉందని, సూచించారు. కాలువ పనులను చేసిన కాంట్రాక్టర్లకు బకాయి ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి, వచ్చే వానకాలం వరకు కాలువ పనులను పూర్తి చేసి కాలువ పరిధిలోని చెరువులను, కుంటలను నింపాలని, రైతులందరికీ మార్కెట్ ధరలకు అనుగుణంగా భూ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

సీపీఐ(ఎం) ఆందోళన వల్లే కాలువ: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

ధర్మరెడ్డిపల్లి కాలువను మండలానికి తెప్పించాలని ప్రయత్నంలో సర్వే తో పాటు అనేక రూపాల్లో ఆందోళన నిర్వహించాం. తదనంతరం



పాలకులు స్పందించి కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన శాస్త్రీయ కోణంలో సాగలేదు. కాలువ తవ్వకం ఆగిన ప్రతిసారీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంలో పాలకులు స్పందించి అడపాదడపా నిధులు విడుదల చేశారు. కాల్వ ఈ మాత్రం పూర్తయిన అది పార్టీ నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు వల్లనే, పాలకుల చిత్తశుద్ధి కొరవడడం వల్లే కాల్వ నిర్మాణ పనులు రెండు దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయి.

చెల్లించాల్సిన నష్టపరిహారం.. కాల్వ పరిధిలో యాదాద్రి జిల్లాలో 179.21 ఎకరాలు సేకరించామని, 112.27 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించాలని, ఇంకా 66.34 ఎకరాలకు సుమారు 8 కోట్ల వరకు నష్టపరిహారం అందించాల్సింది. నల్గొండ జిల్లాలో 66 ఎకరాలకు 8 కోట్లు భూనష్టపరిహారం రైతులకు ఇవ్వాల్సింది.

టెండర్ ప్రక్రియ పూర్తయింది: ఐబీడీఈ కృష్ణారెడ్డి

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధర్మారెడ్డి పల్లి కాలువ నిర్మాణం కోసం 125 కోట్ల రూపాయల అడ్మినిస్ట్రేషన్ అనుమతులు మంజూరు చేశారు. దీంతో టెండర్ ప్రక్రియ పూర్తయింది. రానున్న వారం పది రోజుల్లో అగ్రిమెంట్ అయిన తర్వాత, పనులు కొనసాగుతాయి. 85 కోట్లు వర్క్ శాంక్షన్ కాగా మిగతావి జీఎస్టీ, భూ నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది.

దేశ చరిత్రలో నిలిచిపోనున్న సన్న బియ్యం పంపిణీ

- సీఎం సభను విజయవంతం చేయాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 30న ప్రారంభించనున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశ చరిత్రలో నిలిచిపోనుందని రాష్ట్ర పౌరసరఫలాలు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కౌండిన్య గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 2,81,00,000 మంది లబ్దిదారులు రేషన్ దుకాణాల ద్వారా బియ్యం అందుకుంటున్నారన్నారు. అయితే ప్రతి లబ్దిదారుడికి అందజేస్తున్న 6 కేజీల బియ్యంలో ప్రతి కేజీ బియ్యానికి ప్రభుత్వం రూ.40 రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. అయితే లబ్ధిదారులు అట్టి రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవడం లేదని సన్న బియ్యం పంపిణీకి ప్రభుత్వం సిద్ధమై ఇట్టి పథకాన్ని రూపొందించామన్నారు. అందులో భాగంగానే గత ఖరీఫ్ లో సన్న దాన్యాన్ని సేకరించి ప్రతి క్వింటాకు రూ.500లు బోనస్ చెల్లించి రైతులకు కూడా లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ఈనెల 30న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇట్టి పథకాన్ని ప్రారంభిస్తున్నామని ఇప్పటివరకు రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులతో పాటు వచ్చే ఏప్రిల్ నుండి నూతనంగా రేషన్ కార్డులు అందజేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందజేస్తామని తెలిపారు. హుజూర్ న గర్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ఈనెల 30న సీఎం హెలికాప్టర్ ద్వారా స్థానికంగా గల పనిగిరి గట్టు మోడల్ కాలనీ వద్దకు చేరుకొని అక్కడ మోడల్ కాలనీ నిర్మాణ పనులను పరిశీలిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు , ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి నిజాముద్దీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశముఖ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజీనాయక్, పెండెం శ్రీనివాస్ గౌడ్, ఎంఎ. మజీద్ ,ఎండి అజీ పాషా, గూడెపు శ్రీనివాస్ ,మధిర ప్రతాపరెడ్డి, ఎస్కే. సైదా, వల్లపు దాస్ కృష్ణ, ముశం సత్యనారాయణ అధిక సంఖ్యలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

అల్లందేవిచెరువు గ్రామంలో వెంటనే రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని సీఐటీయు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కోరారు. గురువారం సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ పోరుబాట కార్యక్రమంలో నర్సిరెడ్డి మాట్లాడారు. భాగంగా అల్లం దేవి చెరువులో ప్రదర్శన చేసి గ్రామపంచాయతీ కార్యదర్శికి గ్రామ సమస్యలపై వినతి అందజేసి మాట్లాడారు. అల్లందేవి చెరువు గ్రామపంచాయతీగా ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అవుతుందన్నారు. చౌటుప్పల్-సర్వేలు మార్గమధ్యలో కొత్త బావి దగ్గర గల మట్టి రోడ్డును గొల్లగూడెం మీదుగా ఆరెగూడెం వరకు బీటు రోడ్డు నిర్మించాలన్నారు. అల్లం దేవి చెరువు నుండి నాగం వారి గూడెం మీదుగా శేరిగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మించాలన్నారు. అల్లం దేశ చెరువులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. . ఈ కార్యక్రమంలో మండలం కార్యదర్శి వర్గ సభ్యులు జనిగల నరసింహ,మండల కమిటీ సభ్యురాలు దోనూరు నిర్మల,అల్లం దేవి చెరువు గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి,మహిళా శాఖ కార్యదర్శి జెనిగల పద్మ, రైతు సంఘం నాయకులు చిరుగోని మారయ్య, సీనియర్ నాయకులు గుండు శివయ్య, సభ్యులు గుండు వెంకటయ్య, గుండు జంగయ్య, గంగాదేవి పుష్పమ్మ, యువజన సంఘం నాయకులు సురవి వెంకటేష్, సురివి రామాంజనేయ, రామాంజయ్య, దోనూరు సమరసింహారెడ్డి, వేదాంత రెడ్డి, చిరగోని యాదమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

మూసీ బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-బీబీనగర్



మండలంలోని రుద్రవెల్లి వద్ద ఉన్న మూసి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా రుద్ర వెల్లి - జూలూరు మధ్యన అర్ధంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనుల వృద్ధి నిరసన కార్యక్రమం చేపట్టారు.సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గత ఏడు ,ఎనిమిది సంవత్సరాల క్రితం మొదటి సారి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ సమయంలో బీబీనగర్ నుండి పోచంపల్లి వరకు వెళ్లే ప్రధాన రహదారి వెడల్పు చేసే పనిలో భాగంగా రుద్రవెల్లి వద్ద మూసి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు . కానీ సదరు గత్తెదారు పనులను కొన్ని కొన్ని పిల్లర్స్ వరకు మాత్రమే పనులు కు చేసి ఆపేశారు అని అన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు మూసి ప్రభావం ఎక్కువైనా సందర్భంగా బీబీనగర్ పోచంపల్లి వెళ్లేటువంటి ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యంగా కలుగుతుందని రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ ఉమార్, మండల కమిటీ సభ్యులు మేకల బాబు, నాయకులు సిల్వర్ రమేష్, మేకల వెంకటేశం, మన్యం మహేష్ పాల్గొన్నారు.

రజితోత్సవాలు సన్నాహక సమావేశాలు



నవతెలంగాణ-భువనగిరి

ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజితోత్సవాలు చేసుకోవాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఆలేరు నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు హనుమకొండలో జరుగుతున్న బహిరంగ సభకు తరలి వెళ్ళటానికి సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభకు వెళ్లడానికి కావాల్సిన వాహనములు ఏర్పాట్ల గురించి చర్చించామన్నారు. అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నాయకుల సొంత వాహనాల ద్వారా 600 వాహనాలు, 200 బస్సులు ఏర్పాటు చేసుకుని వెళ్లాలని నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ఎండగడుతూ ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని ముఖ్యంగా రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రుణమాఫీ అందని రైతులకు వెంటనే రుణమాఫీ నిధులు అందించాలని, రైతు భరోసా పేరిట మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు రైతులకు బాకీ పడ్డ డబ్బులన్నీ వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నాళ్లకు మాత్రమే ఇస్తామని మోసం చేస్తున్నారని తెలిపారు. అన్ని పంటలకు బోనస్ అందించాలని చెప్పి ఈ సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానం చేశామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఆయిల్ ఫైడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

నవతెలంగాణ-మోటకొండూరు

పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్‌లు అన్నారు. గురువారం ఏఐవైఎఫ్ మోటకొండూర్ 3వ మండల మహాసభ మండల అధ్యక్షులు బీరకాయల మధు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్‌లు మాట్లాడుతూ మూటకొండూర్ మండలంలో నిరుద్యోగ సమస్య చాలా ఇబ్బందికరంగా ఉన్నదని మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రీమియర్ ఎక్స్ప్లోజీవ్ కంపెనీలో స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్తో పాటు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించింది కానీ నేటి వరకు అమలు చేయలేదన్నారు. అనంతరం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా ఆలేటి బాలరాజ్, అధ్యక్షులుగా బీరకాయల మధు, ఉపాధ్యక్షులుగా గట్టి పాముల సునీల్, మారబోయిన దేవరాజ్, ప్రధాన కార్యదర్శిగా బొలగాని అశోక్, సహాయ కార్యదర్శిలుగా మంచాల మచ్చ గిరి, ఇందిరియాల రేవతి, కోశాధికారిగా గట్టి కొప్పుల శ్రీకాంత్, గంధ మల్ల రాకేష్, బీరకాయల గణేష్, తోపాటు 21 మంది కౌన్సిల్, 9 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం, నల్ల రాములు, బోగారం పాండు, సాయికుమార్, శ్రీనివాస్, రమేష్, వినయ్ కుమార్, స్వామి పాల్గొన్నారు.

నాటక రంగ కళాకారులకు సన్మానం



నవతెలంగాణ-క్లాక్‌టవర్

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేపర్ వ్యాల్యూషన్ అనంతరం జరిగిన అంతర్జాతీయ రంగస్థలం దినోత్సవం సందర్భంగా "సిలివేరు సాహితీ కళా పీఠం" వారు పౌరాణిక రంగస్థల నటుడు అద్దంకి లక్ష్మయ్యను , మర్రి పెంటయ్యను సన్మానించారు. ఈ సభకు అధ్యక్షులుగా సిలువేరు లింగమూర్తి ఉండగా వక్తలుగా ఎస్ హరికృష్ణ జిల్లా నరసింహ మురళి, హిస్టరీ నగేష్ పాల్గొన్నారు. నాటక రంగం అట్టడుగున పడి ఉన్న ఈ సమయంలో నాటక రంగ కళాకారుల్ని సన్మానించడం గొప్ప విషయం అని వక్తలు కొనియాడారు. ముఖ్యంగా పౌరాణిక పాత్రల్లో సతీ సావిత్రిలో యముని పాత్రధారి అయిన అద్దంకి లక్ష్మయ్య చక్కని గాత్రంతో పద్యాలను వినిపించారు పెంటయ్య ధ్వని అనుకరణ చేశారు. దానవీరశూరకర్ణలోని దుర్యోధన డైలాగులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్యం వెంకన్న వందన సమర్పణ చేశారు.

లింగయ్య గౌడ్ మృతికి నివాళి

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డ్ కు చెందిన చౌగోని లింగయ్య గౌడ్ అనారోగ్యం తో మృతిచెందగా కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ గురువారం ఆ ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండ యాదగిరి గౌడ్, కొండ శ్రీను గౌడ్, చౌగోని వెంకన్న గౌడ్, మాదగోని వెంకన్న గౌడ్, రాచకొండ వెంకులు గౌడ్, చిట్ల నర్సయ్య గౌడ్, చౌగోని భిక్షం గౌడ్ పాల్గొన్నారు.

నిర్బంధాలతో వీఓఏల ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-కట్టంగూర్

నిర్బంధాలతో వీఓఏల ఉద్యమాన్ని ఆపలేరని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. న్యాయమైన సమస్యలు పరిష్క పెంచాలని కోరుతూ వీవోఏలు చేపట్టిన చలో హైదరాబాద్ సందర్భంగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు పొడిచెటి సులోచన, నాయకులు జాల రమేష్, నాయకురాలు బండ నాగమణి, కంచర్ల సుజాత,నూనె శోభారాణి, లలిత, శైలజ, సరిత, ఉమ, నందిని, మమత, రేణుకా పాల్గొన్నారు.

బంజారా భాష ను గుర్తించినందుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో 33లక్షలు మంది బంజారాలు మాట్లాడే గోర్ బోలీ (బంజారా)ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని పేర్కొంటూ తెలంగాణా శాసన సభ గురువారం ఆమోదించి పార్లమెంటుకు పంపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ తెలిపారు.మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో బంజారా భాషను గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని శాసన సభ తీర్మానం చేయడం ఒక చరిత్ర అని చెప్పారు.శాసన సభలో తీర్మానం చేయడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క,బంజారా ఎంఎల్ఏలకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించి దేశ వ్యాప్తంగా 4కోట్ల మంది మాట్లాడే గోర్బోలి భాషను జాతీయ భాషగా గుర్తించి వెంటనే 8వ షెడ్యూల్ లో చేర్చి ఆమోదించాలని కోరారు.

శంకర్ రావు మృతికి నివాళి

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు వెంకటేశ్వర కాలనీకి చెందిన అకౌంటెంట్ మర్రు శంకర్ రావు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మారం నాగభూషణం జ్ఞాపకార్ధంగా సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జ్యోతిబాపూలే భవనంలో రంజాన్ మాసం సందర్భంగా మారం నాగభూషణం తండ్రి జ్ఞాపకార్ధంగా వారి తరపున సేవా కార్యక్రమాలు తల్లి మారం రంబాయమ్మ మారం శ్రీనివాస్ విద్యుత్ శాఖ లో ఉద్యోగం చేసుకుంటూ కొద్దిపాటి సమయంలో నిత్యం నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు ముస్లిం నిరుపేదలైన ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా రంజాన్ కిట్లు బీసీ భవన్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీద్, వస్కుల మట్టయ్య, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేష్ కుమార్



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సెర్ప్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ కార్యక్రమాల పై సెర్ప్ సీఈఓ డి.దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత , డి.ఈ.ఓ. సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - చండూరు

చండూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు కళ్లెం సురేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... చండూరు గ్రామీణ, పట్టణ ప్రాంతం మిళితమై ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, హోటళ్లు, బౌల అంతస్తుల భవనాలు ఉన్నాయని, ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు దూర ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది రావడం ఆలస్యం జరుగుతాయని, అప్పటికే విలువైన ఆస్తులు కాలి బూడిద అవుతాయి అని కోట్లలో ఆస్తి నష్టం కోల్పోయే అవకాశం ఉంటుందని అన్నారు. చండూరులో అగ్నిమాపణ ఏర్పాటు చేస్తే, చండూరుతో పాటుగా మునుగోడు, నారాయణపురం, గట్టుప్పల్, మర్రిగూడెం, నాంపల్లి మండలాల ప్రజలకు మేలు చేకూరుతుంది అన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సంఘటన స్థలాలకు త్వరితగతిన చేరుకుని ఆస్తి నష్టం తగ్గించే ప్రయత్నం చేయవచ్చు అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం వెంటనే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

మైల గంగమ్మకు నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల (కొత్తగూడెం) గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మైల సైదులు తల్లి మైల గంగమ్మ మృతిచెందింది. గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మాజీ ఎంపీపీ పబ్బుత్ రెడ్డి వెంకట్ రెడ్డిలు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, యాదవ సంఘం అధ్యక్షులు నలబోతు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (గడ్డం),జమాండ్ల రుద్రారెడ్డి, చిరుమర్తి నర్సింహా (డబ్బు), మైల యాదయ్య, కాసం నర్సింహా,చిరుమర్తి నర్సింహా,కోమటిరెడ్డి ధర్మారెడ్డి, మైల రామలింగయ్య,చౌడంపల్లి మాజీ ఉపసర్పంచ్ దామర ఉదయ్, చిరుమర్తి అశోక్, మేడి వెంకన్న, బొడిగె స్వామి, చిరుమర్తి నరసింహ, చిరుమర్తి యాదయ్య పాల్గొన్నారు

హెచ్‌పీసీఎల్ ఆయిల్ ట్యాకర్ డ్రైవర్స్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట సమీపంలోని హెచ్‌పీసీఎల్ ఆయిల్ ట్యాకర్స్ పై పనిచేస్తున్న డ్రైవర్స్ ను యాజమాన్యాలు అకారణం గా తొలగించడం అన్యాయం అని, వారిని వెంటనే పని లోనికి తీసుకోవాలని తెలంగాణ పబ్లిక్ %డ% ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యస్. యాదగిరి, యం. రాంబాబు లు గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.సుదీర్ఘ కాలంగా ఆయిల్ ట్యాకర్ లపై పనిచేస్తూ, అనుభవం, నైపుణ్యం కలిగి ఉన్నవారికి సరియైన వేతనాలు ఇవ్వటం లేదని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు రోజు, రోజుకు పెరుగు తున్నాయని ఫలితంగా నిజ వేతనాలు పడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు వేతనాలు పెంపు కోసం ప్రజాస్వామ్య బద్ధంగా ప్రయత్నం చేసినప్పటికి సమస్యలు పరిష్కారం చేయకుండా లారీ యాజమాన్యాలు యూనియన్ నాయకులను, కార్మికులను తొలగిస్తూ కక్ష సాధింపు చర్యలకు పూనుకోవటం చాలా దుర్మార్గమైనదని పేర్కొన్నారు. తొలగించిన కార్మికులను పని లోనికి తీసుకోవాలని, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

సంపద వనాల్లో మొక్కలు దగ్ధం

నవతెలంగాణ-చివ్వెంల

సంపద వనాల్లో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని చెట్లు కాలిపోయిన ఘటన మండల కేంద్రంలోని సూర్య నాయక్ తండ వెళ్లే దారిలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గత కెసిఆర్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎస్సారెస్పీ కాలువ పక్కనున్న ప్రభుత్వ భూముల్లో సంపద వనాల పేరుతో కొన్ని వందల మొక్కలను నాటింది. గ్రామపంచాయతీ పర్యవేక్షణలో వందలాది చెట్లు ఏపుగా పెరిగాయి. గురువారం గ్రామ పంచాయతీ సిబ్బంది సంపద వనాల్లో ఉన్న చెత్త, గడ్డికి నిప్పు పెట్టి వెళ్లారు. ప్రమాదవశాత్తు పచ్చగా ఉన్న చెట్లు అగ్నికి మొత్తం మాడిపోయాయి. ఈ విషయం పై ఎంపీడీఓ సంతోష్ కుమార్ ను వివరణ కోరగా ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో కొన్ని చెట్లు మాడిపోయాయని వీటి స్థానంలో తక్షణమే కొత్త చెట్లు పెట్టి సంరక్షిస్తామని వెల్లడించారు.

నవోదయ ఫలితాల్లో ఎలైట్ క్రియేటివ్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-కోదాడటౌన్



ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కోదాడ ఎలైట్ క్రియేటివ్ స్కూల్ విద్యార్థిని షేక్ జాస్మిన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆరవ తరగతిలో ప్రవేశానికై అర్హత సాధించింది. కాగా గురువారం పాఠశాల ఆవరణలో సీటు సాధించిన విద్యార్థితోపాటు తల్లిదండ్రులను అభినందిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ కోటి సీతాలక్ష్మి, డైరెక్టర్ వేదంతరావు ఉపాధ్యాయనిలు ఘనంగా సన్మానించారు. గతంలో కూడా కోదాడలోని తమ పాఠశాలలు శ్రీ స్కూల్, ఎలైట్ క్రియేటివ్ స్కూల్ నుంచి ఎంతోమంది విద్యార్థులు నవోదయ, సైనిక పాఠశాలల్లో ప్రవేశాలకై సీట్లు సాధించారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

'ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి'

నవతెలంగాణ-కోదాడటౌన్

తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణలో భాగంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. కోదాడ పట్టణంలో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సామినేని ప్రమీల మరియు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న ఏకైక మహిళా ఎమ్మెల్యే అని అలాగే ఎటువంటి అవినీతి ఆరోపణలు లేనటువంటి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గంధం యాదగిరి, పెండం వెంకటేశ్వర్లు, షాబుద్దీన్, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, మధార్, షఫీ, సుబ్బారావు, కోటిరెడ్డి స్వామి నాయక్ పాల్గొన్నారు.

కిడ్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

నవతెలంగాణ-కోదాడటౌన్

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. స్కిల్ ఇంటెన్ కంపెనీలో 31 మంది సెలెక్ట్ అయినట్లు సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం రూ.5.2 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ గారు అభినందించారు. కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను ఆరు నెలలు ఇంటెన్షిప్ పూర్తి చేసుకొని మంచి పొజిషన్కు వెళ్లాలని సలహా ఇచ్చారు. మార్చి 2025లో జరిగిన ఈ డ్రైవ్‌లో 31 మంది సెలెక్ట్ అయినా ఏప్రిల్ 04 తారీఖున కంపెనీలో జాయిన్ అవ్వాలి అని కంపెనీ హెచ్ ఆర్ ఆఫర్ లెటర్స్ మెయిల్ ద్వారా పంపారు. ఈ ఎంపికలకు కృషిచేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ అజాజ్, ఉపాధ్యాయులను అభినందించారు.

సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో కార్మిక సంఘాల నాయకులు కార్మికులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కమిటీ జాయింట్ చర్చలు జరిగినాయి. ఈ సందర్భంగా టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి శీతల రోశపతి మాట్లాడుతూ అక్టోబర్ 31 నాటికి రెండు సంవత్సరాల అగ్రిమెంట్ పూర్తి అవుతున్నా.. నేటి వరకు జరిగిన చర్చలు సఫలం కాలేదని మధ్యలో పలు దఫాలుగా సుదీర్ఘంగా చర్చలు జరిగినా ఉన్న వేతనంపై నెలకి మిల్లు యాజమాన్యం రూ.2 వేలకు కార్మికులు రూ.3500 కావాలనే డిమాండ్ పెట్టడంతో చర్చలు ఆగిపోతున్నాయి. ఈ సందర్భంగా మొత్తం ఐదు నెలలు అవుతున్న యాజమాన్యం నాన బెట్టడం ఇతర జిల్లాల గురించి చెప్పటం వేరే పట్టణాల లో పద్ధతులు చెప్పటం సమయం గడపడమే తప్ప సమస్య పరిష్కారం చేయడానికి ముందుకు రాకపోవడం అన్యాయమని ఈరోజు జరిగిన చర్చలలో ఒక సందర్భంలో యాజమాన్యం కార్మికులు సీరియస్గాయి చర్చ జరిగిందని రోషపతి తెలిపినారు. ఈనెల 31లోపున మరొక సారి చర్చలకి పిలిచి ఈనాడు పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా వెతనాలు పెంచాలని లేబర్ కమిషనర్ చొరవ తీసుకోవాలని రోషపతి కోరినారు. చర్చలలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు గజ్జి ప్రభాకర్ గెల్లి అప్పారావు మూడు కార్మిక సంఘాలు నాయకులు మరియు టిఎన్‌టియుసి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన ఎంకన్న యాదవ్ కంకణాల రామయ్య శ్రీను పాల్గొన్నారు.

ఏప్రిల్ 2న హలో బీసీ... చలో ఢిల్లీ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

బీసీ పోరాటం గల్లీలో ముగిసింది ఇక ఢిల్లీలో చేపడుతున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపడుతున్నామని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు గురువారం విలేకరుల సమావేశ నిర్వహించి అన్నారు. చరిత్రలో ఎన్నడూ కనివినని రీతిలో దేశంలోని 29 రాష్ట్రాల నుంచి బీసీల దండు ముట్టడించి, బీసీల ఐక్యత చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఏడాది కాలంగా చేసిన పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లోని, విద్యా, ఉద్యోగాల్లో కల్పించాలని చట్టం తీసుకురావటం



హర్షనీయ మన్నారు.బీసీల ఐక్యత కోసం దేశవ్యాప్తంగా బీసీల దండు ఏప్రిల్ 2న నిర్వహిస్తా మన్నారు.అంతలోపు 42శాతం బిల్లు కేంద్రంలో ఆమోదం పొందితే.. అదే రోజు ఢిల్లీలో విజయోత్సవ సభ పెడతామని చెప్పారు.కేంద్రం ద్వంద్వ వైఖరి చూపిస్తే కేంద్రంలోనే అగ్గి రాజేస్తాం...బీసి నినాదాన్ని ఇక ఎవ్వరూ ఆపలేర న్నారు. బీసీలను అణగ దొక్కాలని చూస్తే వదిలి పెట్టమని హెచ్చరించారు.

మాజీ సర్పంచుల అరెస్ట్ అన్యాయం

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర సర్పంచుల బిల్లుల విడుదలకై అసెంబ్లీ ముట్టడిలో భాగంగా బయలుదేరిన చివ్వెంల మండల మాజీ సర్పంచులను గురువారం అరెస్ట్ చేయడం అన్యాయమని మాజీ సర్పంచులు జూలకంటి సుధాకర్ రెడ్డి, ధరావత్ బద్రు నాయక్, భూక్య రాజ్యలక్ష్మి నాగు నాయక్ అన్నారు. మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు చేసి మండల పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా సర్పంచుల బిల్లులు విడుదల చేసి అప్పుల బాధల నుండి ఆదుకోవాలని, సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి బిల్లులు అడిగితే నేరమా అని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. ఒకపక్క బిల్లులు రాక గోస చేస్తుంటే మరోపక్క ప్రభుత్వం అక్రమ అరెస్టులతో మానసికంగా దెబ్బతీయడం అన్యాయమని వాపోయారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (తొండ) తిరుమలగిరి మహాజన సభ సమావేశం సంఘ కార్యాలయం నందు గురువారం అధ్యక్షులు పాలేపు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి సంఘం చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ మరియు వైస్ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, డైరెక్టర్లు బానోత్ కిష్టు నాయక్,భూతం రవీందర్,రావుల సత్తయ్య, పంది అవిలయ్య,లావుడ్యా రంజా నాయక్, లోడే అవిలయ్య, వంగాల స్వర్ణలత లు హాజరయ్యారు.ఈసందర్బంగా చైర్మన్ పాలేపు చంద్రశేఖర్ ధాన్యం కొనుగోలు సెంటర్లు నిర్వహించుట, రైతులకు రుణాలు మంజూరు చేయుట, ఎరువుల పంపిణీ చేయుట, కొత్త రైతులకు క్రాప్ లోన్స్ మంజూరు చేయుట తదితర అంశాలపై మాట్లాడారు.

ముందస్తు అడ్మిషన్లు తీసుకున్నటువంటి కార్పొరేట్ నారాయణ కాలేజీని సీజ్ చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా కేంద్రం లోని ముందస్తు అడ్మిషన్ చేస్తున్న నారాయణ కాలేజ్ ను సీజ్ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పూల్లూరి సింహాద్రి అన్నారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడి యట్ విద్యాశాఖ అధికారి డీఐఈఓ భాను నాయక్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవికాలం సెలవులలో నారాయణ కాలేజీలో తరగతులు నడపడంతో పాటు 2025-26 విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా జిల్లా వ్యాప్తంగా కాలేజీ పేరుతో బోర్డులు ఏర్పాటు చేసి పట్టణం,గ్రామాలలో తిరుగుతూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు.అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఎటువంటి అకామిడేషన్ చూపించకుండా బ్రోచర్లలో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల అమాయకత్వాని ఆసరా చేసుకొని లక్ష నుంచి లక్షన్నర వరకు ఫీజు ఉందని చెప్పి ముందుగా అడ్వాన్స్ కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉదయ్ మహేష్ నవీన్ వేణు పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీపై ప్రజావేదిక

నవతెలంగాణ-పెనపహాడ్

మండల కేంద్రంలో గురురవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఏ కి జిల్లా అడిషనల్ పిడి శిరీష హాజరయ్యారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలలోని ఉపాధి హామీలో భాగంగా 2023 -04, ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టిన పనులను ఆయా గ్రామాలలో డీఆర్పీలు ఇంటింటి తిరిగి సర్వే చేశారు, చేసిన పనుల, ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్వహించే రికార్డులను కూలీల మాస్టర్లను డిఆర్పీలు తనిఖీ చేశారు. తనిఖీ చేసిన వివరాలను మండల ఆడిట్ సభలో పెట్టటం జరిగినది ఒక్కొక్క గ్రామానికి ఆయా శాఖ బాధ్యులు ఆయా గ్రామాల వివరాలను చదివి వినిపించారు , ఆయా గ్రామాల ఉపాధి హామీ కూలీలకు చెల్లించిన ప్లే స్లిప్పులు పరిశీలన చేసి కూలీలకు చేసిన పనుల సంబంధించిన డబ్బులు వచ్చినయా రాలేదా అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు రికార్డులు సక్రమంగా నిర్వర్తించలేదు అటెండెన్స్ మాస్టర్లు దిద్దుబాటుతో ఉండటం వల్ల డబ్బులు ఇవ్వక కూలీలు నష్టపోయారు . 29 గ్రామపంచాయతీ లగ్గాను తప్పులతడకగా ఉన్న జీపీ ల నుంచి డబ్బులు రికవరీ చేయవలసిందిగా ఫీల్డ్ అసిస్టెంట్ లను పై అధికారులు ఆదేశించారు, ఈజీఎస్ వర్క్ కింద 834 పనుల లో 87120351 రూపాయలు , పంచాయతీరాజ్ వర్క్ కింద 85 పనులకు గాను 35713004 ఖర్చు చేసినట్టు, ఎంపీడీవో జంజాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ విజిలెన్స్ అధికారి ఆషారాణి, ఎస్ టి ఎమ్ నరేందర్ ఎంపీడీవో జంజాల శ్రీనివాసరావు, ఎస్ ఆర్ పి సాయిలు, ఏపీవో ర,వి చీదేల సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు , ఫీల్డ్ అసిస్టెంట్లు ,డిఆర్పీలు వివిధ గ్రామాల పంచాయతీకార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు

సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

సభాస్థలాన్ని పరిశీలించి అధికారులతో సమీక్ష చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ఈనెల 30న హుజూర్ నగర్‌లో జరిగే సీఎం పర్యటన బహిరంగసభ ఏర్పాట్లను పకడ్బందీగా సకాలంలో పూర్తి చేయాలని బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా జరగకుండా తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హుజూర్‌నగర్‌లో సీఎం సభ నిర్వహణ ఏర్పాట్లను ఆయన పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ ఉండేలా హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని, సభకు వచ్చే వాహనాల పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్‌ని నియంత్రించాలని పార్కింగ్ స్థలాలకు అప్రోచ్ రోడ్లు రేపటిలోగా పూర్తి చేయాలని తెలిపారు. ఆయన వెంటపౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ,అదనపు కలెక్టర్ పి. రాంబాబు, ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, వేణుమాధవరావు, డిఎస్ఓ. రాజేశ్వర్, డిఎం ప్రసాద్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

యూనివర్సిటీ టాపర్‌కు రూ.10వేల చెక్ అందజేసిన మహర్షి డిగ్రీ కాలేజ్ మేనేజ్‌మెంట్

ఎంజీయూ మూడో సెమిస్టర్ ఫలితాలో10 జీపీఏ సాధించిన యాకమ్మ

విద్యార్థుల ప్రతిభకు మరింత ప్రోత్సాహం అందిస్తాం... కళాశాల మేనేజ్‌మెంట్

నవతెలంగాణ-సూర్యాపేట

ఉత్తమ ప్రతిభను కనబరిచే విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తామని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు.గురువారం స్థానిక 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో 10కి 10 జిపిఏ సాధించి యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన కళాశాల విద్యార్థిని యాకమ్మకు రూ.10వేల చెక్కును అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏ సెమిస్టర్ లో నైనా 10కి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, రూ.10వేలు అందజేస్తామని ప్రకటించినట్లు తెలిపారు.గతంలో తాము ప్రకటించిన విధంగానే 10కి 10 జీపీఏ సాధించిన యాకమ్మకు పదివేల రూపాయల చెక్కును అందజేసినట్లు పేర్కొన్నారు. చదువులో ప్రతిభను కనబరిచే విద్యార్థులకు తాము అండగా ఉంటూ మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 29న చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని గురువారం కరపత్రం విడుదల చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో గ్రామాలలో స్థానిక సమస్యలు ఎక్కడ వేసిన గొంగిడి అక్కడే ఉన్నట్టు చందంగా ఉన్నాయి. గ్రామాల్లో పేర్కొన్న సమస్యలను పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న భాజాపా ప్రభుత్వం ఏటా కోటి ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, పేదల ఖాతాలలో 15 లక్షల రూపాయలు జమ చేస్తామన్నడం రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు 2,500 రూపాయలు,కూతురు పెళ్లికి తులం బంగారం లాంటి అనేక 420 హామీలు ఇచ్చిందని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, గ్రామ శాఖ కార్యదర్శి ఇట్టబోయిన శేఖర్, నాయకులు తంగెళ్ళ నరసింహ చప్పిడి అనంతరెడ్డి గొర్రె భాస్కర్ రెడ్డి, సాయి రెడ్డి, కొండే రాజ మల్లయ్య, మంద నర్సిరెడ్డి, పాప గళ్ళ నరసింహ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో 41 డిగ్రీలు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల రెండుమూడురోజులు ఓమోస్తారు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. జిల్లాలోని పలు మండలాలకు ఆరెంజ్. మిగతా ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గురువారం చౌటుప్పల్‌లో 41 డిగ్రీలు, నారాయణపురంలో 40.8 డిగ్రీలు, గుండాల, వలిగొండ, మండలాలలో 40.7 డిగ్రీలు, మోత్కుర్, 40.4 డిగ్రీలు, బొమ్మలరామారం, రాజాపేట, ఆత్మకూర్, పోచంపల్లి, ఆలేరు, మండలాలలో 40 డిగ్రీలకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగితా మండలాలలో 38 డిగ్రీలకు పైగానే నమోదు అయ్యింది. ఇక పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా మండలాలల్లో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మానుశామవుతున్నాయి. ఎండ తీవ్రత కావడంతో ప్రజలు పండ్ల రసాలతో తయారుచేసిన, ఐస్ క్రీమ్ జ్యూస్ తాగుతున్నారు.

తలనొప్పిగా మారిన సాంకేతిక సమస్యలు

నవతెలంగాణ-భువనగిరి

ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్అర్ఎస్) ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఫీజు చెల్లింపు కోసం మున్సిపాలిటీ కార్యాలయం వచ్చిన ప్రజలకు గురువారం సాంకేతిక సమస్యలు ఎదువడంతో దరఖాస్తు దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు భువనగిరి మున్సిపాలిటీలో సాంకేతిక సమస్యల వచ్చాయి. ఈ నెల 31వ తేదితో గడువు ముగుస్తున్న నేపథ్యం లో కేవలం రెండు రోజులు మాత్రమే కార్యాలయం పని దినాలు కావడంతో మరో వైపు సాంకేతిక సమస్య తోడు కావడంతో దరఖాస్తు దారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు మున్సిపాలిటీ పరిధిలో ఫీజు పేమెంట్ మోడ్‌లోకి వెళ్లగానే ఒక్కసారిగా ప్రక్రియ నిలిచిపోవడం, లేదా ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, యూపీఐ వివరాలను నమోదు చేసిన వెంటనే నిలిచిపోవడం వంటి సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. సాకేతిక సమస్యలపై సిబ్బంది మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ దృష్టికి తీసుకెళ్లాగా ఉన్నత అధికారులు తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు.

నివాళులర్పించిన బుసిరెడ్డి పౌడేషన్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పర్వేదుల గ్రామంలోని పల్లా మోహన్ రెడ్డి దశదిన కార్యక్రమానికి గురువారం నాగార్జునసాగర్ నియోజకవర్గ సేవా ప్రదాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,ఆదిరెడ్డి,ముదిరెడ్డి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

గుండగోని మైసయ్య 27వ వర్ధంతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

బీజేపీ నాయకులు గుండగోని మైసయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రకాశం బజార్ గల మైసయ్య విగ్రహం వద్ద సభ నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ నిజాంబాద్, కరీంనగర్, మెదక్ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మైసయ్య కుటుంబ సభ్యులు కలిసి విగ్రహానికి పూలమాలలు లేసి నివాళిలు అర్పించారు .ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్ల శ్రీలత రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన మహిళలందరికీ రూ. 2500 ఇవ్వాలి

నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా ఆసరా పెన్షన్లు 4000 రూపాయలు, మహాలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలందరికీ ప్రతినెలా 2500 రూపాయలు ఇవ్వాలని బీజేపీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలోని 5 , 6, 2,వ వార్డు లలో అర్హత కలిగిన పెన్షన్ దారులు, మహిళల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటికొచ్చిన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను నెలల గడుస్తున్నా ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుచేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, బూత్ అధ్యక్షులు బోడ ఆంజనేయులు, మున్సిపల్ నాయకులు సోమ శంకర్, వేముల పవన్ కళ్యాణ్, శ్రీధర్, చిట్టిప్రోలు వెంకటేశం,స్వామి, శ్రీకాంత్, రాము, సోమ రాజు పాల్గొన్నారు.

రోడ్లు భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు పట్ల హర్షం

నవతెలంగాణ-ఆలేరు టౌను



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేతృత్వంలో రూ.5,907 కోట్లు, 2025 సంవత్సర బడ్జెట్‌లో కేటాయిచడం హర్షనీయమని, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో నామమాత్రంగా రోడ్లు వేశారనీ, ఈ వర్షాలకు రోడ్లు పూర్తి గుంతలు మయంగా మారాయన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి లింకు రోడ్లు లేవన్నారు. గతంలో ఎంపీగా ఉన్నపుడు, ఇప్పటి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి బిటి రోడ్లతో పాటు వంగపల్లి, ఆలేరు పట్టణంలోని జిడికల్ రోడ్డు అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మాణం చేయించారన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సహకారంతో వడపర్తి నుండి చీకటి మామిడి వరకు బీటీ డబుల్ రోడ్డు, యావపూర్ నుండి జలాల పూర్ వరకు బిటి రోడ్డు నిర్మాణం చేస్తున్నందుకు వారికి ధన్య వాదాలు తెలిపారు. రాజపేట మండ లంలో కాల్వలకు బ్రిడ్జి సరిగ్గా లేకపోవడంతో వర్షభావ సమయంలో వరద వల్ల ఇద్దరు యువతులు కొట్టుకపోయి మరనించారని గుర్తు చేశారు. అలాంటి కాల్వ బ్రిడ్జిల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించిన ఘనత ప్రజాపాలన ప్రభుత్వంది అన్నారు. కొత్తగా ఏర్పడిన పలు మండలాలకు ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా రీజినల్ రింగ్ రోడ్లో బాధితులకు న్యాయమైన నష్టపరిహారం అందించి వారిని ఆదుకోవాలని కోరారు. ఆలేరు నియోజకవర్గం లో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి సహకారంతో పల్లె పల్లెల బీటీ రోడ్లు వేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామన్నారు.

చీమల కొండూరు నుండి బీటీ రోడ్లు నిర్మాణం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



చీమలకొండూరు నుండి ముస్త్యాలపల్లి వరకు , చీమలకొండూరు నుండి చొల్లేరు వరకు బీటీ రోడ్లు మరియు చీమల కొండూరు నుండి మోటకొండూరు వరకు రోడ్డు నిర్మాణం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా పై రెండు రోడ్లను పరిశీలించి అంజయ్య మాట్లాడుతూ చీమలకొండూరు నుండి ముస్త్యాలపల్లి వరకు వీటి రోడ్డు నిర్మాణం కోసం గత ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే ఇద్దరు శంకుస్థాపనలు చేసినప్పటికీ నేటికీ పనులు ప్రారంభం కాలేదని అన్నారు. 1990లో అప్పటి ప్రభుత్వం 252 సర్వే నెంబర్లు 36 మంది లబ్ధిదారులకు రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలాల కోసం పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిందన్నారు. కానీ నేటికీ స్థలాలను అప్పజెప్పలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, నాయకులు రావుల పోచయ్య, మాదాను బల్తరాజు, రచ్చ ఆంజనేయులు, భువనగిరి రాజు, ములుగు రాములు, ఎలిమినేటి ఐలయ్య, పల్లెర్ల లాలయ్య, అనిల్, అంజయ్య, నారికడపు శంకరయ్య, వడ్డే బోయిన మురళి లు పాల్గొన్నారు.

పల్లా మోహన్ రెడ్డికి నివాళులు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షులు పల్లా మోహన్ రెడ్డి దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ మాజీ సీఎల్పీనేత జానారెడ్డి హాజరై నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పల్లా ప్రవీణ్ రెడ్డి,జెడ్పి మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పి టీసి అబ్బిడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాసు దేవుల సత్య నారాయణ రెడ్డి, బీరెడ్డి బాల్ రెడ్డి, వాసుదేవుల సత్య నారెడ్డి, గడ్డం పల్లి వినయ్ రెడ్డి పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యునిగా ఎలెందర్

నవతెలంగాణ-మోటకొండూరు

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యుడిగా ఓయు జెఏసి నాయకులు డాక్టర్ కంకల ఎలేందర్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

గ్రామ కంఠ భూములను కాపాడాలి

నవతెలంగాణ - చండూరు



చం మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో ప్రభుత్వ గ్రామ కంఠ భూములు కబ్జాకు గురవుతున్నాయని ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో సర్వే చేసి ఆ భూములను కాపాడాలని సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సర్వే దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ దశరథకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, వెంకటేశం, ఈరటి వెంకటయ్య, స్వామి, బల్లెం వెంకన్న, రాజు, బుర్కల రామలింగం, బుర్కల నాగేష్, బొమ్మరగోని యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



దేవాలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి గురువారం దేవస్థానం ఆవరణలో దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇనిస్పెక్టర్ వెంకటలక్ష్మి, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డిలు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం నూతన పాలకమండలి కృషి చేయాలని, దేవాలయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీరామనవమి, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి దేవాలయ ప్రతిష్టను పెంచాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం చైర్మన్ గంజి అశోక్, డైరెక్టర్లుగా ఎడవెల్లి శివలక్ష్మి, రవ్వ నరేందర్, కల్వాల లింగస్వామి, మల్లం హరిప్రసాద్, పోగులకొండ ఆదిత్య శర్మ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి, బత్తెపు అంజయ్య, మల్లం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కల్యూరి చంద్రయ్య, వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉక్కుర్తి చంద్రయ్య, బూడిద పాపయ్య, బూడిద బిక్షమయ్య, ఎడవల్లి మల్లేశం, పరకాల ముత్యాలు, పిట్టల గణేష్, నానమాల ఉప్పలయ్య, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'హామీల అమలులో ఎమ్మెల్యే కుంభం విఫలం'

నవతెలంగాణ-బీబీనగర్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యాడని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పిట్టల అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో పాదయాత్ర చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, సందర్భంగా పిట్టల అశోక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు బీబీనగర్ చెరువు నీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెరువులో కలిసేనటువంటి డ్రైనేజీ మురుగునీరును దారి మళ్లించే కార్యక్రమం చేపడతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాల కాలం గడిచినప్పటి కీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంగల్ వెంకట కిషన్ రావు, మాజీ సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ, ఎర్రోళ్ల కృష్ణ, దేవరకొండ శ్రీనివాస్, కట్ట నరేష్, చింతపట్ల నరహరి, వంగరి పరంకుశం, కుషాంగుల మురళి, బోయిని కృష్ణ, పంజల ఈశ్వర్ గౌడ్,ముత్తోజు అశోక్ చారి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని సుంకిశాలకు చెందిన పోలేపెల్లి బాలమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన పైళ్ల వెంకట్ రెడ్డి శాలిని తన తల్లిదండ్రులు సత్యనారాయణ రెడ్డి-రమణమ్మ జ్ఞాపకార్థం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్‌రెడ్డి,రాజేందర్ రెడ్డి,మారోజు పాండు రంగయ్య, సత్యనారాయణరెడ్డి, చారి, జహంగీర్ పాల్గొన్నారు.